
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
05 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:286

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ నేతలు హర్షం



**న్యూఢిల్లీ,విశాలభారతి:** కాంగ్రెస్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో శుక్రవారం భారీ ఊరట లభించింది. సూరత్ కోర్టు తీర్పు పై తాజాగా స్టే విధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం తీర్పుపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. ఏది వచ్చినా తన కర్తవ్యం ఇలాగే ఉంటుందని, భారత ఆలోచనను రక్షించడమే తన ఉద్దేశ్యమని ట్వీట్ చేశారు. రేపు అయినా నిజం గెలుస్తుందని చెప్పారు. ఏం జరిగినా నా దారి క్లియర్‌గా ఉందన్నారు. తానేం చేయాలనే అంశంపై

..మిగతా | 2 | లో



## ఫార్మాసిటీ భూసేకరణ నోటిఫికేషన్లు రద్దు

### -హైకోర్టు తీర్పు

**హైదరాబాద్ ,విశాలభారతి:** తెలంగాణలో ఫార్మాసిటీ భూసేకరణపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. యాచారం మండలం మేడిపల్లిలో భూసేకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లను రద్దు చేసింది. మేడిపల్లి, కుర్మిద్దలో భూసేకరణ పరిహారం ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. భూసేకరణ విషయంలో అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.'ఫార్మాసిటీ భూసేకరణలో అధికారుల తీరు ఆశ్చర్యంగా ఉంది. రెవెన్యూ శాఖ ప్రత్యేక సీఎస్ ఇచ్చిన మెమోను పక్కన పెట్టారు. కోర్టుల్లో కేసులు దాఖలయ్యాకైనా ఎందుకు తేరుకోవడం లేదు? తప్పులు కప్పిపుచ్చుకునే బదులు సవరించుకుంటే మంచిది. అధికారులు నిజంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా? ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ విధానాలను కాలరాస్తున్నారా? అనిపిస్తోంది. పిటిషనర్లు లేవనెత్తిన లోపాలను సరిచేసి ఉంటే మూడేళ్లు వృథా అయ్యేది కాదు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూసేకరణ మళ్లీ ప్రారంభించాలి. నిర్వాసితులు రెండు వారాల్లో అభ్యంతరాలను తెలిపి భూసేకరణకు సహకరించాలి'అని హైకోర్టు తీర్పు వెలువరించింది.

తెలంగాణలో ఎన్నికల యుద్ధం ప్రారంభమైంది. కాంగ్రెస్, బీజేపీ లను లక్ష్యంగా పెట్టుకున్న బీఆర్ఎస్.. ప్రజల్లోకి దూకుడుగా వెళ్లేందుకు కేసీఆర్ పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ విమర్శలకు చెక్ పెట్టేందుకు తానే రంగంలోకి దిగారు. భూ మండలం ఉన్నంత వరకు ఆర్టీసీని విలీనం చేసే అవకాశం లేదన్న పెద్దాయన.. ఇప్పుడు హడావుడిగా ఎవరూ అడగకుండానే విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. దీని మతలబు ఉందని, ఆర్టీసీకి ఉన్న వేలాది కోట్ల విలువైన భూములపై పెద్దసారు కన్నుపడిందని, అందుకే ఆదరాబాదరగా విలీనం అంటూ ప్రకటించారని విపక్షాలు అనుమానిస్తున్నాయి. ఎన్నికల గోదాలో సీఎం ఎంటరవ్వడంతో స్టేట్ లో ఎన్నికల నగారా మోగినట్టేనని రాజకీయ పండితులు చెబుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కేసీఆర్.. ఇప్పుడు ప్రతిరోజు వార్తల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.



# ఇక సమరమే..!!

## తెలంగాణలో మొదలైన ఎన్నికల యుద్ధం

- ఆర్టీసీ విలీనం, రుణమాఫీలతో కేసీఆర్ దూకుడు
- విపక్షాలకు చెక్ పెట్టేందుకు స్వయంగా వ్యూహాలు
- ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లోకి రేవంత్, కోమటిరెడ్డి
- కాంగ్రెస్ ప్రకటించిన పెన్షన్లు, స్కీములపై ప్రజల్లో చర్చ
- సీనియర్లు, జూనియర్ల కలయికతో రేసులోకొచ్చిన హస్తం
- కొత్త వ్యూహాలతో దూసుకుపోతున్న కిషన్ రెడ్డి
- బలమైన రాజకీయ నేతలు, గ్లామర్ ఉన్నవారికి ఆహ్వానాలు
- అధికార పార్టీ హామీలే ప్రతిపక్షాల ప్రధాన ఆయుధాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఇన్నాళ్లూ రైతుల రుణమాఫీని పట్టించుకోని గులాబీ బాస్ అనుహ్యంగా ఏక దఫాలో 19 వేల కోట్ల రూపాయలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ప్రకటించిన రెండు రోజుల్లో నిధులు విడుదల చేయడం రాజకీయమే అని విపక్ష నేతలు చెబుతున్నారు. ఇన్నాళ్లూ రైతులను వేధించిన ప్రభుత్వం ఇప్పుడు హడావుడిగా రుణమాఫీ చేయడం రైతులు గమనిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఎత్తులను రైతులు చిత్తు చేస్తారని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఆరంభ శూరత్వంతో కేసీఆర్ అనేక హామీలు, ప్రకటనలు చేస్తారని ఆపై వాటిని పట్టించుకోరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నేటికి పరిహారం అందలేదని విపక్ష నేతలు గుర్తుచేస్తున్నారు. కేసీఆర్ జిమ్మిక్కులను రైతులు పట్టించుకోరని వచ్చే ఎన్నికల్లో ఆపార్టీకి గట్టి బుద్ధి చెబుతారని కాంగ్రెస్, బీజేపీ నేతలు అంటున్నారు. మూడోసారి అధికారం అంత సులువు కాదుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇవి మూడవ అసెంబ్లీ ఎన్నికలు అవుతాయి. రెండు సార్లు

..మిగతా | 2 | లో

### ప్రజల్లో పెరిగిన హస్తం గ్రాఫ్

కర్ణాటక విజయంతో తెలంగాణలో కాంగ్రెస్ రేసులోకి వచ్చింది. నిజానికి ఇక్కడ బీజేపీ కంటే కాంగ్రెస్ పార్టీకే పునాది, కార్యకర్తల బలం ఎక్కువ. అన్ని జిల్లాలలో ఆ పార్టీ ఉన్నది. దానికి తోడు బలమైన ప్రజల మద్దతున్న నాయకులు ఉన్నారు. అయితే, ఒక్కో నియోజవర్గంలో ఎక్కువ మంది నాయకులు ఉండటమే ఆపార్టీ బలహీనత. అందరూ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కావాలనుకుంటారు. ఈ అంతర్గత గొడవలు తోనే మొదటి అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలయ్యారు. రెండవ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత ఆ పార్టీ దివాలా తీసిన పార్టీగా తయారయింది. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన రేవంత్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి అధ్యక్షుడు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో కొంత వేగం పెరిగింది. బీఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకత కూడా కాంగ్రెస్ సభలలో ప్రజల సంఖ్య పెరగడానికి కారణం అవుతుంది. అలాగా ప్రజలలో మంచి పేరున్న కోమటిరెడ్డి లాంటి వాళ్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న ఆ పార్టీలో అంతర్గత కలహాలు ఆగడం లేదు. అదే ఆపార్టీకి తీరని నష్టాన్ని చేస్తుందని రాజకీయ పండితులు చెబుతున్నారు.ఇటీవల కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ కాంగ్రెస్ సమస్యలను వెంటనే పరిష్కరించి , ఐక్యంగా కాంగ్రెస్ పార్టీని ఎన్నికల బరిలో నిలిపేందుకు నడుంబిగించింది. సీనియర్ నేతలతో రేవంత్ రెడ్డి కలిసి పనిచేసేలా చొరవ తీసుకుంది. ఇటీవల రేవంత్, కోమటిరెడ్డి లు కలిసి పొంగులేటిని పార్టీలోకి తీసుకురావడం కూడా కాంగ్రెస్ గ్రాఫ్ ని పెంచింది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలో సీట్లు రాని నేతలను ఆహ్వానించి వారికి సీట్లు కేటాయించే యోచనలో కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపి కంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి అవకాశాలు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఆ పార్టీ అంతర్గత ఐక్యత సాధించి.. క్యాడర్ లలో విశ్వాసం, ప్రజలలో నమ్మకం కల్పిస్తే.. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశం ఉందంటున్నారు



# బిల్లు లొల్లి

- ఆర్టీసీ విలీనానికి గవర్నర్ నో.. టైమ్ కావాలన్న తమిళ సై
- భగ్గుమంటున్న ఆర్టీసీ ఉద్యోగులు... ముట్టడికి పిలుపు
- మళ్లీ మొదలైన రాజ్ భవన్ x ప్రగతి భవన్ పంచాయితీ

**విశాలభారతి, హైదరాబాద్:** రాజ్ భవన్ , ప్రగతి భవన్ మధ్య మళ్లీ పంచాయితీ మొదలైంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేస్తూ కేబినెట్ లో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇది ద్రవ్య బిల్లు కావడంతో ముందుకు గవర్నర్ కు పంపించారు. ఆ తర్వాత ఆమె ఆమోదించాల్సి ఉంది. కానీ గవర్నర్ కార్యాలయం నుంచి ఈ బిల్లు ఆమోదం పొంది తిరిగి రాలేదు. బిల్లుపై తాము అధ్యయనం చేయాలని గవర్నర్ కార్యాలయం చెప్పింది. ఇదిలా ఉంటే గవర్నర్ తీరుపై ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ విలీన బిల్ ను ఇవాళ కానీ రేపు గానీ వస్తే.. ఆదివారం రోజు కూడా సభ నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ గవర్నర్ రేపటి వరకు ఆమోదించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందనే ఆసక్తిగా మారింది. టెక్నికల్‌గా ఇది ఆర్థిక బిల్లు అయినందున ముందు గవర్నర్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి

..మిగతా | 2 | లో

## వీఆర్‌ఏల సర్దుబాటుకు కొత్త పోస్టులు

### 14,954 పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు

**హైదరాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలో వీఆర్ఏ ఉద్యోగులను సర్దుబాటు చేసేందుకు నూతనంగా పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వివిధ శాఖల్లో మొత్తం 14,954 పోస్టులుగా తెలిపింది. అందులో రెవెన్యూ శాఖలో 2,451 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 2,113 రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు, 679 సబార్డినేట్ పోస్టులుగా గుర్తించింది. అదే విధంగా పురపాలక శాఖలో 1,266 వార్డు ఆఫీసర్ పోస్టులు, నీటి పారుదల శాఖలో 5063 లష్కర్, హెల్పర్ పోస్టులు, మిషన్ భగీరథ శాఖలో 3,372 హెల్పర్ పోస్టులకు అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది.



# మోడీతో కోమటిరెడ్డి భేటీ

## ప్రధాని దృష్టికి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

**హైదరాబాద్,విశాలభారతి:** భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. జాతీయ రహదారి 65పై మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు. హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారి 65.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే అత్యంత రద్దీ రోడ్డు అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జాతీయ రహదారి 65ను ఆరు లేన్లుగా మారుస్తున్నారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ వరకు 6 వరుసల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 44 కిలోమీటర్ల వరకు పనులు చేస్తున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. రోజు రోజుకు ఈ రహదారిపై వాహనాల సంఖ్య పెరుగుతోందని, ప్రజా అవసరాల దృష్ట్యా రోడ్డును అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీని కోరినట్లు కాంగ్రెస్ ఎంపీ తెలిపారు. మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ప్రస్తుత హైవేకు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని ప్రధానికి విన్నవించినట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌విజయవాడ మార్గంలో ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరానని తెలిపారు. హైదరాబాద్‌విజయవాడను కలిపే రహదారిలో 17 బ్లాక్ స్పాట్ల మరమ్మతు

..మిగతా | 2 | లో

## సర్కారు భూములు ఉండవు

- భవిష్యత్ లో ప్రజల భూములూ అమ్ముతారేమో..
- ఉద్యమంలా స్థలాల అమ్మకం
- మాట్లాడదామనుకుంటే టైమ్ ఇవ్వడం లేదు
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

**విశాలభారతి,హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వంపై సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ సర్కారు ఉద్యమంలా భూములను అమ్ముకుంటూ పోతున్నదని ఆరోపించారు. తాము అసెంబ్లీలో మాట్లాడుదామంటే కూడా అవకాశం ఇవ్వడం లేదని వాపోయారు. రాష్ట్రంలో హైదరాబాద్ లోగానీ, పరిసర ప్రాంతాల్లో గానీ భవిష్యత్తులో ప్రభుత్వరంగ భూములు అనేవి ఉండవని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులు, భూములతో పాటు బీఆర్ఎస్ నేతలు అన్నింటినీ అమ్మేస్తారని అన్నారు. ఆ తర్వాత గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై

..మిగతా | 2 | లో



# వీఆర్ఏల సర్దుబాటుకు కొత్త పోస్టులు

| | | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| 1. రెవెన్యూ శాఖ | జూనియర్ అసిస్టెంట్ | 2,451 |
| 2. రెవెన్యూ శాఖ | రికార్డ్ అసిస్టెంట్ | 2,113 |
| 3. రెవెన్యూ శాఖ | సబార్డినేట్ | 679 |
| 4. పురపాలక శాఖ | వార్డు ఆఫీసర్ | 1,266 |
| 5. నీటిపారుదల శాఖ | లష్కర్, హెల్పర్ | 5063 |
| 6.మిషన్ భగీరథ శాఖ | హెల్పర్ | 3,372 |




# జర్నలిస్ట్ రెహాన పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం

**విశాలభారతి,ఏపీ:** ప్రముఖ జర్నలిస్ట్ రెహాన రచించిన టర్కీ @ 7.8 పుస్తకాన్ని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో భూకంప తీవ్రతకు అతలాకుతలం అయిన టర్కీలో తాను స్వయంగా చూసిన అంశాలను పుస్తక రూపంలో రెహాన తీసుకు రాగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, సమాచార శాఖ కమిషనర్ టీ విజయ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# కోకాపేట తర్వాత బుద్వేల్

- ఈసారి 'బుద్వేల్'కు నోటిఫికేషన్
- ఎకరాకు కనీస ధర రూ.20కోట్లు
- 100 ఎకరాల స్థలం హెచ్ఎండీఏ ద్వారా విక్రయం




**హైదరాబాద్,విశాలభారతి:** నగరంలోని కోకాపేట భూములకు రికార్డు స్థాయిలో ధరలు వచ్చిన నేపథ్యంలో అదే తరహాలో బుద్వేల్ భూముల అమ్మకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో బహుళ ప్రయోజన నిర్మాణాలకు అనుగుణంగా మౌలిక వసతులతో అభివృద్ధి చేసిన 100 ఎకరాల స్థలాన్ని హెచ్ఎండీఏ ద్వారా విక్రయించనున్నారు. బుద్వేల్‌లో మొత్తం 14 ప్లాట్లను అమ్మకానికి ఉంచారు. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 3.47 ఎకరాల నుంచి 14.33 ఎకరాల వరకు ఉంది. ఎకరాకు రూ.20 కోట్ల కనీస ధరను నిర్ణయించారు. ఆరో తేదీన ప్రీబిడ్ సమావేశం.. ఎనిమిదో తేదీ సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నెల 10న ఈ వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు. బుద్వేల్ భూములు ఎకరాకు సగటున రూ.30కోట్ల ధరకు అమ్ముడుపోయినా కనీసం రూ.3వేల కోట్ల ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ అంచనా వేస్తోంది.

# సర్కారు భూములు ఉండవు

మొదటిపేజీ తరువాయి

పడతారని, అవి కూడా అమ్ముడుపోయాక... చివరకు ప్రజల ఆస్తులను కూడా అమ్మకానికి పెడతారంటూ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ సర్కారు ఓ ఉద్యమంలో చేపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో భూముల అమ్మకాన్ని వ్యతిరేకించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులే ఇప్పుడు వేల ఎకరాలు అమ్ముతున్నారని అన్నారు. ప్రజలకు చెందిన భూమిని ఇష్టానుసారంగా వినియోగించుకోవడానికి వారికి ఏం హక్కు ఉందంటూ ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాల నిలబడుతుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ఆస్తుల అమ్మకానికి తాము వ్యతిరేకంగా పోరాడతామని చెప్పారు. అదే విధంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో ఎజెండా ఏంటో ముందే చెప్పకుండా అప్పటికప్పుడు చెబితే ఎలా అంటూ నిలదీశారు. చర్చ లేకుండా వాళ్ల ప్రచారం కోసమే సభ పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ప్రశ్నోత్తరాలలో తమకు సమయం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ అధికార పార్టీ సభ్యులకు మాత్రమే అవకాశం ఇస్తున్నారని విమర్శించారు.

# మోడీతో కోమటిరెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి

అంశంపైనా మరింత దృష్టిపెట్టాలని ప్రధానికి సూచించానని తెలిపారు. ఈ అంశంపై ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించారని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. 'ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిశాను. తెలంగాణ రాష్ట్రంలోని పలు అంశాలపై చర్చించాను. ముఖ్యంగా జాతీయ రహదారి 65పై మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేని ఏర్పాటు చేయాలని కోరాను.హైదరాబాద్ లోని గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీలపై ఫిర్యాదు చేశాను. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ అంశంపై విచారణ జరిపించాలని కోరాను. ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించారు' అని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# బిల్లు లొల్లి

మొదటిపేజీ తరువాయి

ఉంటుంది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అనుమతి కోసం గవర్నర్ తమిళిసై వద్దకు పంపించి ప్రభుత్వం. ఈ సమావేశాల్లో కచ్చితంగా ఆర్టీసీ విలీనం బిల్లును ఆమోదించుకోవాలని భావిస్తోంది ప్రభుత్వం. శాసన సభ వర్షాకాల సమావేశాలను మూడు రోజుల్లో ముగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఇప్పటికే రెండు రోజులు సమావేశాలు పూర్తయ్యాయి. ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇంత వరకు గవర్నర్ నుంచి ఆర్టీసీ విలీనం బిల్లుపై ఎలాంటి కదలిక లేదు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. చాలా మంది పేదలకు న్యాయం చేద్దామని చూస్తుంటే రాజ్‌భవన్ నుంచి సానుకూల స్పందన రాలేదంటున్నారు. మొదటి నుంచి గవర్నర్ ఇదే తీరున వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. బిల్లును ఆమోదించాలా లేదా అన్నది గవర్నర్ ఇష్టం. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు సమయం తీసుకునే అవకాశం ఉంది.

**చలో రాజ్ భవన్ కు పిలుపు**

మరో వైపు గవర్నర్ బిల్లును పెండింగ్‌లో పెట్టడంపై ఆర్టీసీ ఉద్యోగులు మండిపడుతున్నారు. శనివారం "చలో రాజ్ భవన్" కార్యక్రమం చేపట్టాలని ఆర్టీసీ ఉద్యోగులు నిర్ణయించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లుకు ఆమోదం తెలుపని తెలంగాణ గవర్నర్ తమిళిసై.. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు రేపు శనివారం చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# కేసీఆర్ పాలనలో పైసల్లేక భూములను అమ్ముకునే దుస్థితి

## మీ అభిమానానికి ఆనంద భాష్పాలొస్తున్నాయ్

- నాతో కలిసి వందల కిలోమీటర్లు నడిచిన సంగ్రామ సేనకు రుణపడి ఉంటా
- గొల్లకొండపై కాషాయ జెండాను రెపరెపలాడిస్తాం.
- ప్రజల మనసుల్లో బీజేపీ పదిలంగా ఉంది...
- కిషన్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేస్తాం
- రుణమాఫీ, వీఆర్ఏ, జేపీసీల క్రమబద్ధీకరణ వంటి హామీలు ఎన్నికల డ్రామాలే
- కేసీఆర్ మోసాలను, ద్రోహాన్ని ప్రజల్లో ఎండగడతాం.
- మోదీ ప్రభుత్వంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్ సాక్షిగా ఎండగడతా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**- విశాలభారతి స్టేట్ బ్యూరో:**



గత 9 ఏళ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏనాడూ పట్టించుకోని ఆయన ఎన్నికలు దగ్గరకొస్తుండంతో వాటిని నెరవేరుస్తానంటూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, రుణమాఫీ, పీఆర్సీ అమలు, వీఆర్ఏ, జేపీసీల రెగ్యులరైజేషన్ వంటి హామీలన్నీ కేసీఆర్ ఎన్నికల స్టంట్ లో భాగమేనన్నారు. ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తేలడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ డ్రామాలకు తెరదీశాడని దుయ్యబట్టారు. సర్కార్ దగ్గర నయాపైసా లేదని, జీతాలు కూడా సరిగా ఇవ్వలేని కేసీఆర్ ఎన్నికల తాయిలాల కోసం విలువైన ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముతున్నారని మండిపడ్డారు. గడువు ముగియకముందే మద్యం టెండర్లను పిలిచి వేల కోట్లు పోగేసుకునే పనిలో పడ్డారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పచ్చని పాములా కేసీఆర్ కుటుంబం దూరి ప్రజలను కాటేస్తోందన్నారు. కేసీఆర్ కుటుంబ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. తనకు పదవి ఉన్నా లేకపోయినా కార్యకర్తలు చూపుతున్న అభిమానాన్ని చూస్తుంటే ఆనంద భాష్పాలు వస్తున్నాయని భావోద్వేగానికి గురయ్యారు. బీజేపీ గ్రాఫ్ తగ్గిందని, పార్టీలో గ్రూపు తగాదాలున్నాయంటూ జరుగుతున్న దుష్ప్రచారమేనన్నారు. పార్టీ గ్రాఫ్ తగ్గించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన ప్రచారం విజయవంతం కావొచ్చేమో తప్ప ప్రజలు మాత్రం బీజేపీ పక్షానే ఉన్నారని చెప్పారు. కార్యకర్తలతోపాటు ప్రజా సంగ్రామ సేనతో కలిసి బీజేపీ చేసిన పోరాటాలు ప్రజల మదిలో పదిలంగా ఉన్నాయన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టిన బండి సంజయ్ తొలిసారి హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు వేలాదిగా హాజరై శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ కు వేములవాడ పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి, గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీలు చాడ సురేష్‌రెడ్డి రవీంద్ర నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమాదేవి, జె.సంగప్పతోపాటు వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఐటీసెల్ కన్వీనర్ తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. చాలా మంది బీజేపీలో గ్రూపులున్నాయని, తగాదాలున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్, కొన్ని పార్టీలు కలిసి బీజేపీపై తప్పుడు చేయడంలో సక్సెస్ అయ్యి ఉండొచ్చు. కానీ ప్రజల మనస్సులో బీజేపీ ఉంది. సర్వేలు అదే చెబుతున్నాయి. కిషన్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేస్తాం... చిన్న చిన్న అభిప్రాయ బేధాలుంటే దానిని భూతద్దంలో చూపడం మూర్ఖత్వమే అని తెలిపారు.

వర్షాలతో పంట నష్టపోయి, గూడు కోల్పోయి ప్రజలు, రైతులు విలవిల్లాడుతుంటే కనీసం పరామర్శించని కేసీఆర్.. ప్రత్యేక విమానంలో మహారాష్ట్రకు పోయి ఎట్లా రాజకీయాలు చేస్తున్నరో అందరూ గమనిస్తున్నరు. ప్రజల్లోకి వెళ్లి పర్యటిస్తే సీఎంను గల్లా పట్టి నిలదీస్తారని, వరద సాయం ఏమైందని తిడతారనే భయంతోనే కేసీఆర్ పరామర్శకు వెళ్లడం లేదని అన్నారు. గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కేసీఆర్.. ఎన్నికలొచ్చే సరికి మళ్లీ మోసం చేసేందుకు ఎన్నికల స్టంట్ చేస్తున్నడు. ఎన్నికలొస్తేనే హామీలిస్తడు.. ఎన్నికలయ్యాక లా పత్తా ఉండరు పేర్కొన్నారు







# సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ నేతలు హర్షం

మొదటిపేజీ తరువాయి

తనకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. తనకు మద్దతు తెలిపిన వారికి, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు రాహుల్ గాంధీ. అలాగే పలువురు కాంగ్రెస్ నేతలు కూడా స్పందించారు.

**కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

సత్యం ఒకటే గెలిచింది. ఎట్టకేలకు న్యాయం జరిగి ప్రజాస్వామ్యం నెగ్గింది. రాహుల్‌ను బీజేపీ వేటాడటం పూర్తిగా బహిర్గతమైంది. బీజేపీ దుర్మార్గపు ఆలోచనలు ఆపేయాలని ఖర్గే అన్నారు.

**ప్రియాంక గాంధీ**

మూడు విషయాలు ఎంతో కాలం మరుగున పడవు. అవి: సూర్యుడు, చంద్రుడు, సత్యం. న్యాయమైన తీర్పు ఇచ్చినందుకు సర్వోన్నత న్యాయస్థానానికి ప్రియాంక గాంధీ ధన్యవాదాలు తెలిపారు.

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే**

ఇది ప్రజాస్వామ్య విజయం. బీజేపీ కుట్రలు చేసిన చివరికి న్యాయం గెలిచింది. రాహుల్ గాంధీకి ప్రజలకు న్యాయం జరిగింది. బీజేపీ కుట్రలకు అడ్డుపడిందని మాణిక్ రావు ఠాక్రే విమర్శించారు.

**పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

న్యాయం గెలిచింది. ప్రజలకు చట్టం, న్యాయం పట్ల మళ్ళీ విశ్వాసం పెరిగింది. బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయి. రాహుల్ గాంధీ ఎంపీ పదవిపై అనర్హత వేటు బీజేపీ దుర్మార్గపు చర్య. కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారు. ప్రజలు రాహుల్ గాంధీకి అండగా నిలిచారని రేవంత్ రెడ్డి అన్నారు.

**ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సుప్రీం తీర్పు చారిత్రాత్మక నిర్ణయం. జడ్జిని తొలిగించి రెండేళ్లు శిక్ష వేయించారు. అసలు ఆయనకు శిక్ష ఎందుకు వేశారో జడ్జిమెంట్‌లో లేదు. తుది తీర్పులో కూడా అనుకూలంగా వస్తుంది. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కొత్తగా 19 జిల్లాలు, మూడు డివిజన్లు

## - రాజస్థాన్ కేబినెట్ ఆమోద

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** రాజస్థాన్ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 19 జిల్లాలు, మూడు డివిజన్ల ఏర్పాటుపై ఉన్నత స్థాయి కమిటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీంతో రాజస్థాన్‌లో మొత్తం జిల్లాల సంఖ్య 50కి చేరుతుందని అదనపు చీఫ్ సెక్రటరీ (రెవెన్యూ) అపర్ణా అరోడా తెలిపారు. కొత్త జిల్లాలను త్వరలోనే నోటిఫై చేయనున్నట్లు చెప్పారు. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంతో జైపూర్ జిల్లా జైపూర్, జైపూర్ రూరల్‌గా; అలాగే, జోధ్‌పూర్ జిల్లా జోధ్‌పూర్, జోధ్‌పూర్ రూరల్ జిల్లాలుగా ఏర్పాటు కానున్నాయి. అలాగే, కొత్తగా బన్సవారా, పాలి, సికర్‌లను డివిజన్లుగా ఏర్పాటు చేయడంతో మొత్తం డివిజన్ల సంఖ్య 10కి చేరింది.

# ఇక సమరమే..!!

మొదటిపేజీ తరువాయి

టిఆర్ఎస్ గెలిచి అధికారానికి వచ్చింది . అయితే ఇప్పుడు మొదటి రెండు ఎన్నికలలో గెలిచినంత సులువుగా గెలిచే అవకాశం బీఆర్ఎస్ కు లేదు. మొదటిసారి తెలంగాణ కొరకు పోరాడిన పార్టీగా పార్టీగా తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు . ఎన్ని అవకతవకలు ఉన్నా తెలంగాణ గతం కంటే అభివృద్ధి చెందింది. ముఖ్యంగా విద్యుత్ కొరతను అధిగమించింది. ఇతర సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు గత ప్రభుత్వాల కంటే ఎక్కువ ఖర్చు చేసింది చేస్తున్నది. అందులో పెద్దఎత్తున్న అవినీతి జరుగుతున్నదని సీఎం స్వయంగా ఎమ్మెల్యేలను హెచ్చరించడం తెలిసిందే. అలాగే అధికారంలో ఉండడం వలన లభించే అనుకూల అంశాలను కూడా అధికార పార్టీ ఉపయోగించుకున్నది. అధికారం కోసం ఆపార్టీ అధినేత అనేక వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పుడిప్పుడే అవి ప్రారంభమయ్యాయని రాబోయే రోజుల్లో మరింత దూకుడుగా వెళ్లనున్నట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. తమ గులాబీ బాస్ వ్యూహాలకు విపక్షాలు గల్లంతు అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**కారు వేగానికి బ్రేకులు తప్పవా?**

తెలంగాణ మొదటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ గట్టిపోటీని ఇచ్చింది. కాని రెండవ సారి వేసిన పొత్తుల ఎత్తుగడలు ఫలించలేదు. మొదటిసారి కంటే మెరుగైన ఫలితాలు రాలే. ఇక బిజెపి ఎన్ని బీరాలు పలికినా పలుకుతున్నా తెలంగాణ అసెంబ్లీలో రెండు మూడు సీట్ల పార్టీగానే ఉండిపోయింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఓట్లు ఉన్న కమ్యూనిస్టు పార్టీలు సీట్ల కోసం కేసీఆర్ తో బేరాలు కుదుర్చుకునే పనిలో ఉన్నారు. అయితే ఈ సారి పరిస్థితులు గతంలో లాగ లేవు. అధికార పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండడం వలన సహజగానే వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది . అదే సమయంలో బీఆర్ఎస్ చేసిన వాగ్దానాలు కొన్ని అమలు కాకపోవడం కూడా ఆపార్టీకి ప్రతికూలంగా మారనుంది. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ ఆసల్యం కావడం, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వంటి సంఘనలు గులాబీ పార్టీని యుతకు దూరం చేసింది. అదే విధంగా నిరుద్యోగ భృతి అమలు కాకపోవడం కూడా రాబోయే ఎన్నికల్లో విపక్షాలకు ప్రధాన ఆయుధం కానుంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లాంటి విషయంలో అధికార పార్టీ చేసిన ప్రచారానికి తగ్గట్టుగా అమలు జరగలేదు. చాలామంది తమకు వస్తాయని అనుకున్నారు కానీ చాలా పరిమితంగానే ఇచ్చారు. ధరణి కూడా ఒక తీవ్ర సమస్యగా తయారయింది. ఇప్పటికీ ధరణి సమస్యలతో నిత్యం కలెక్టర్లు, తహసీల్దార్ల ఆఫీసుల్లో పడిగాపులు కాసే వారికి కొదువలేదు. దాదాపు ప్రతి గ్రామంలో ధరణి బాధితులు ఉన్నారంటే నమ్మశక్యం కాదు. దీనిని ఆదరాబాదరగా అమలు చేయడం వల్ల కొందరు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికీ వాటిని సరిచేయాలని అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే వాడే కనిపించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఇవన్నీ అధికార పార్టీ తక్కువ చేసి చూపించినా క్షేత్ర స్థాయిలో ధరణిపై తీవ్ర వ్యతిరేకత ఉందనడం విస్మరించే విషయం కాదు. రైతుబీమా, రైతు బంధు కొంత వరకు రైతుల్లో వ్యతిరేకతను తగ్గించినా.. విపక్షాలు మెరుగైన పథకాలు ప్రకటిస్తే అధికారంపై గులాబీ పార్టీ పెట్టుకున్న ఆశలు గల్లంతు కావడం ఖాయం.

**గెలుపే లక్ష్యంగా కమలం అడుగులు**

మరోవైపు బీఆర్ఎస్ పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకతను ఎవరికివారు ఉపయోగించుకోవాలని ప్రతిపక్ష పార్టీలు పోటీ పడుతున్నాయి . అందుకే ఈ పార్టీలు చాలా ముందు నుండే ఎన్నికల కార్యక్రమాలను మొదలుపెట్టాయి. బిజెపి తెలంగాణా ఏర్పడినప్పటి నుండి తెలంగాణలో అధికారంలోకి వస్తామని పావులు కదుపుతున్నది. అందుకే బిజెపి తన సొంత బలంపై ఆధారపడి గెలిచే అవకాశం లేనందున ఇతర పార్టీలోని అసంతృప్తి నాయకులను, ఇతర సెలబ్రిటీలను చేర్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది. ఇటీవల బండి సంజయ్ స్థానంలో అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా జయప్రదను పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రంలో ఉన్న అధికారాన్ని ఉపయోగించుకుని , కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న సంస్థల ద్వారా ఇతర పార్టీల నాయకులను బిజెపిలో చేరేలా ఒత్తిడి చేస్తున్నదని బీజేపీని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే అధికారాన్ని దక్కించుకునేందుకు తెలంగాణాలో ఎటువంటి ఎత్తుగడలు అవలంభించాలో బీజేపీ నేతలకు అర్థం కావడం లేదని, బిజెపీ పాలిత రాష్ట్రాలు ఏవి కూడా అభివృద్ధిలో తెలంగాణ కంటే గొప్పగా లేకపోవడం కూడా వారి ముందటికాళ్లకు బంధాలు వేస్తుందని పొలిటికల్ అనలిస్టులు చెబుతున్నారు. తాము అధికారంలోకి వస్తే , ఫలానా అధికారంలో ఉన్న రాష్ట్రంలా అభివృద్ధి చేస్తామని చెప్పుకునే పరిస్థితి లేకపోవడం కమలనాథులు పెద్దలోటుగా కనిపిస్తుంది.

> బిజెపి దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల పైన చేస్తున్న విమర్శలనే తెలంగాణాలోనూ చేయడం పెద్దగా ఫలితం ఇవ్వడం లేదు. అందుకే తరచూ బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అనీ , దానిది కుటుంబ పాలన అని చేసిన విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఇప్పుడున్న అన్ని పార్టీలో వారసులు అనేది సాధారణ విషయంగా ఉంది. ఇటీవల తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం వాటా ఉన్నదనీ , కేంద్రం నిధులు ఇవ్వడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి అయ్యిందని కిషన్ రెడ్డి కొత్త తరహా ప్రచారానికి బాగానే స్పందన వస్తున్నట్లు కనిపిస్తున్నది. అధికార పార్టీకి చెక్ పెట్టే పెద నాయకుల కోసం ఆపార్టీ చూస్తుంది. వీటన్నిటికి తోడు ఇటీవల కమలంలో అంతర్గత గొడవలు బహిర్గతం కావడం కూడా ప్రజల్లో ఆపార్టీ పరువును చులకన చేసింది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ఈ గొడవలు ఇంకా పెరగవచ్చని తెలుస్తోంది.

# జగన్ సర్కారును సాగనంపుతారు





**జనం రెడీగా ఉన్నారు**
- **ముందస్తు ఎన్నికలు వచ్చే చాన్స్ ఉంది**
- **డబ్బు తీసుకొని సీట్లు ఇవ్వడం**
- **వైసీపీ దృష్టిలో రాజకీయమంటే భయపెట్టడమేనా?**
- **జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:** జగన్ సర్కారును సాగనంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎన్నికల ఏడాదిలో అడుగు పెడుతున్నాం..ముందస్తు ఎన్నికల సంకేతాలు కనిపిస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన క్రియాశీలక నేతలతో పవన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా పరిణామాలు చూస్తుంటే ముందస్తు ఎన్నికలు రావొచ్చనిపిస్తోందన్నారు. డబ్బు తీసుకుని సీట్లు ఇచ్చే సంస్కృతి జనసేనలో లేదు. సామాన్యుడిని రాజకీయాల్లోకి రానివ్వకూడదని వైకాపా భావిస్తోంది. వైసీపీ దృష్టిలో రాజకీయం అంటే భయపెట్టడం, బెదిరించడమే. జనసేన నేతలకు త్యాగం, బాధ్యత జవాబుదారీతనం ఉండాలి. జనాల్ని దోచుకునే నేతలు కాదు, తమ సొమ్మును పంచే నేతలు కావాలి. డబ్బుతో ఓట్లు కొనమని నేను చెప్పడం లేదు. కానీ, నాయకులు కావాలంటే ఖర్చు పెట్టి తీరాలి.. తప్పదు. రూపాయి ఖర్చు చేయకుండా ఎవరూ నాయకులు కాలేరు. వచ్చే 25 ఏళ్ల గురించి ఆలోచించే నేతలు కావాలి. భావితరం గురించి ఆలోచించే నేతలు వేరే పార్టీల నుంచి వస్తే ఆహ్వానిస్తాం. మంచి వారినే పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం.. అలాంటి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు'' అని పార్టీ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు.

**నిజాయతీగా పనిచేస్తే గుర్తింపు అదే వస్తుంది :**
''జగన్ పాలించడానికి అనర్హుడు. అటువంటి వ్యక్తిని గద్దె దించాలి. దిష్టి బొమ్మను ఊరేగిస్తే మన వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టారు. బీజేపీ నాయకులపై పోలీసులు దాడి చేస్తే నేను స్పందించా. జనసేన నాయకులపై దాడి జరిగితే కనీసం స్పందించరా? ఎన్డీయే సమావేశంలో మనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో చూశారు. నిజాయతీగా పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది. ఎన్నో తట్టుకుని ప్రజల కోసం నేను నిలబడ్డా. ఒక్కసారి మాట ఇస్తే కంఠం తెగి పడే వరకు అలాగే ఉంటా. భవిష్యత్తులో జనసేన ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు చేస్తాం. నా దేశం కోసం పని చేస్తున్నా అని అనుకోవాలి. జగన్, ఆయన అనుచరులు మానవవనరులను దోపిడీ చేస్తున్నారు. వాటిపై అందరం కలిసి పోరాటం చేయాలని పవన్ పిలుపునిచ్చారు.

**లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ జూలూరి రఘు చేతులమీదుగా పురస్కార్ 2022-23 అవార్డును అందుకున్న లయన్ హైదరాబాద్ హెల్త్ సిటీ ప్రెసిడెంట్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ పండిటి రాజశేఖర్,ట్రెజరర్ ఎల్లంకి సంపత్ రావు,సీనియర్ మెంబెర్ జికె రమణ.**







# పుంగనూరు.. మంత్రి పెద్దిరెడ్డి జాగీరా?

- **అధికార పార్టీకి దాసోహం కావొద్దు**
- **టీడీపీ అధినేత చంద్రబాబు**
- **ఉద్రిక్తతల నడుమ పుంగనూరులో పర్యటన**
- **పుంగనూరు బైపాస్ రోడ్డులో ఉద్రిక్త వాతావరణం**
- **పోలీసుల వజ్రా వాహనం ధ్వంసం**

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

పుంగనూరుకు పెద్దిరెడ్డి ఏమైనా పుడింగా అని రోడ్ షో లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఈ రోడ్డు మార్గంలో తనని రావొద్దనటానికి ఈ రహదారి పెద్దిరెడ్డి తాత జాగీరా అని ప్రశ్నించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటన కొనసాగింది. పుంగనూరులోకి చంద్రబాబు వెళ్లకుండా పోలీసులు, వైసీపీ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించడం ఘర్షణలకు దారితీసింది. టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా పోలీసులపై దాడులు చేశారు. దీంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. అనంతరం చంద్రబాబు పుంగనూరు బైపాస్ కూడలి వద్దకు చేరుకుని కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. నేడు జరిగిన విధ్వంసానికి మంత్రి పెద్దిరెడ్డి, పోలీసులే కారణం. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ దారిలో వెళ్లకూడదా? ఈ రహదారి మంత్రి పెద్దిరెడ్డి తాత జాగీరా? ప్రజలు తిరగబడితే మీరు పారిపోతారు. నేను మళ్లీ వస్తా.. పుంగనూరు పట్టణమంతా పర్యటిస్తా. తలలు పగులుతున్నా, నెత్తురోడుతున్నా నిలబడిన కార్యకర్తలను అభినందిస్తున్నా. చల్లా



బాబుపై దెబ్బపడితే నాపై పడినట్టే. మీ నుంచి కారిన ప్రతి రక్తపు చుక్కా.. నా నుంచి కారినట్టే. ప్రజలకు అండగా ఉంటా. వై నాట్ పుంగనూరు. వై నాట్ 175 అని చంద్రబాబు అన్నారు.

**తీవ్ర ఉద్రిక్తత**

భగవంతుడు స్క్రిప్టు రాశాడని అసెంబ్లీలో జగన్ చెప్పారు.. దేవుడు ఆ స్క్రిప్టు తిరగ రాశాడు. పుంగనూరులో ఎన్నో అరాచకాలు జరిగాయి. ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది. ఈరోజు మీరు చూపించిన పట్టుదలను అభినందిస్తున్నా. మొన్నే పులివెందులలో పొలికేక వినిపించా. ఇప్పుడు పుంగనూరులో గర్జిస్తున్నా. అధికార పార్టీకి దాసోహం కావొద్దు. శాంతిభద్రతలు కాపాడండని పోలీసులను హెచ్చరించారు. వైసీపీ రాళ్లదాడి, పోలీసుల లాఠీఛార్జిలో గాయపడిన కార్యకర్తలను చంద్రబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దు..అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

టీడీపీ అధినేత నారా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పుంగనూరులో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు కార్యకర్తలపై రబ్బర్ బుల్లెట్లు, బాష్పవాయువులను ప్రయోగించారు. టీడీపీ కార్యకర్తలకు గాయాలవడంతో టీడీపీ కార్యకర్తలు ఎదురుదాడికి దిగారు. అన్ని ప్రయత్నాలు అయిపోవడంతో పోలీసులు పారిపోయారు. పుంగనూరు బైపాస్ రోడ్డులో ఉద్రిక్త వాతావరణంతో వాహనాలు ఆగిపోయాయి. మళ్లీ పుంగనూరు టౌన్ లోకి టీడీపీ కార్యకర్తలు వెళ్లకుండా అడ్డుకోవడానికి భారీగా పోలీసులు తరలివస్తున్నారు. టీడీపీ కార్యకర్తలపై మళ్లీ పోలీసులు రాళ్ల దాడి చేయగా, మళ్లీ పోలీసులపై టీడీపీ కార్యకర్తల రాళ్ల దాడి చేశారు..

## ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం

**- డాక్టర్ ముజీబ్**

హైదరాబాద్,విశాలభారతి: టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సేవారత్న డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే.క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో యధావిధిగా సుమారు 600 బీద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డాక్టర్ ముజీబ్ యధావిధిగా తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేయడం తన చాలా సంతోషం అని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కార సభా వేదిక ఉస్మానియా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో హాజరైన సెంట్రల్ యూనియన్ నాయకులకి, హైదరాబాద్ జిల్లా ఉద్యోగులకు, తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లా అధ్యక్షులకి, కార్యదర్శులకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు మరి ప్రత్యేకంగా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళా రెడ్డి మరియు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఆస్పత్రి పెద్దలు డాక్టర్ సాయిరాం,జిల్లా సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, ఆసుపత్రి అధ్యక్షులు అరుణ్ జ్యోతి, కార్యదర్శి శివకుమార్, సభ్యులు శేఖర్,నాలుగో తరగతి యూనియన్ నాయకులు ఎం.ఏ.ముజీబ్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మొహమ్మద్ హబీబ్ చావుష్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.





## లయన్స్ తొర్రూర్ సేవా తరుణి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**తొర్రూరు-విశాల భారతి:**

సమాజంలో అవసరార్థులకు నిరుపేదలకు లైన్స్ క్లబ్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని జోన్ చైర్ పర్సన్ డాక్టర్స్ నాగవాణి గారు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షులు వజినపల్లి శైలజ గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో గల ఊరటం గ్రామంలో వరద బాధితుల సహాయార్థంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది క్లబ్ అధ్యక్షులు వజినపల్లి శైలజ గారు మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాలు మహిళల్లో ఉన్న సేవా గుణాన్ని చాటి చెప్పేలా ఉన్నాయని ఎంతో మందికి ప్రయోజనం చేకూరేలా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మనసుకు చాలా తృప్తి కలిగిస్తున్నాయనీ పేర్కొన్నారు గ్రామంలో వరద బాధితుల సహాయార్థంగా ఐదు క్వింటాళ్ల బియ్యం, 60kgs పప్పు, ఉల్లి గడ్డలు, ఆలుగడ్డలు, ఆయిల్ ప్యాకెట్స్, పసుపు కారం, సాల్ట్ ప్యాకెట్స్, పేస్టులు ,100 సబ్బులు చీరలు, దుప్పట్లు, టవల్స్, ప్యాంటు షర్ట్స్, పిల్లల డ్రస్సులు మొదలగునవి అందించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి తొర్రూర్ లో దాతలు బోనగిరి శంకర్ గారు, అన్వర్ గారు,వనమాల నాగేశ్వర రావు గారు, గోపారపు



## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన ఝాన్సీ రెడ్డి

**తొర్రూరువిశాల భారతి:** తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బానోత్ భీమ్లా నాయక్ అనారోగ్య సమస్యతో మృతిచెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.....



## బోనాల పండుగ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలి...

**-మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య.**
**-కమిషనర్ సరస్వతి.**

**తొర్రూరువిశాల భారతి:** బోనాల పండుగ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. ముత్యాలమ్మ తల్లి బోనాల ఏర్పాట్లకై, అన్నారం రోడ్ లోని గోల్కొండ ముత్యాలమ్మ దేవాలయాన్ని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్,ముత్యాలమ్మ గుడి నిర్మాణ దాత పోనుగోటి సోమేశ్వరరావు,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,సీఐ సత్యనారాయణ తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆటంకాలు లేకుండా బోనాల పండుగను నిర్వహించాలని శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ముత్యాలమ్మ తల్లి దగ్గర భారీకేడింగ్,లైటింగ్,డిజె తదితర ఏర్పాట్లను మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తుంది అన్నారు. ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగే విధంగా పోలీసు డిపార్ట్మెంట్ బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్,మేనేజర్ కట్టా స్వామి, కౌన్సిలర్ బుసాని రాము,నాయకులు దొంగరి శంకర్,కర్నే నాగరాజు,బిజ్జల అనిల్,గుండాల నరసయ్య, కుర్ర శ్రీనివాస్,తూర్పాటి రవి,ఆశయ్య, రిటైర్ సి.ఐ రామస్వామి,



## తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య డిమాండ్

**ముషీరాబాద్,విశాలభారతి:** చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు సహకార నుంచి ఇతర బ్యాంకులో నుండి తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమైక్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమాఖ్య ఆధ్వర్యంలో చేనేత సంఘాలు కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమైక్య నాయకులు కందగట్ల బిక్షపతి, డాక్టర్ చిక్క దేవదాస్, ప్రభాకర్, దాడికే యాదగిరి, శ్రీరాములు మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టెస్కో బకాయిలను వెంటనే చెల్లించాలని, పావలా వడ్డీ బకాయిలను ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.






# బయటికెళ్లి ప్రపంచాన్ని అన్వేషించండి

**గీతం తొలి ఏడాది విద్యార్థులకు ఓయో సీఈవో కవికృత్ సూచన**

**పటాన్‌చెరు, విశాలభారతి:** స్టార్టప్ నెలకొల్పాలనే ఉత్సుకత ఉన్న విద్యార్థుల ఆలోచనలో స్పష్టత ఉంటే పెట్టుబడి సేకరించడం పెద్ద కష్టమేమీ కాదని ఓయో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ (సీఈవో) కవికృత్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ తొలి ఏడాది ప్రవేశం పొందిన విద్యార్థులతో శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. వ్యవస్థాపకులుగా ఎదగాలని అభిలషించే వారు, తమ ఆలోచన సరైనదో, కాదో ముందుగా పరీక్షించుకోవాలన్నారు. తాము విద్యను అభ్యసిస్తున్న ప్రాంగణం వెలుపలికి వెళ్లి బయటి ప్రపంచాన్ని అన్వేషించాలని, వినియోగదారులు, భాగస్వాములు, విక్రేతలను కనుగొనాలని, ఆయా అంశాలను తమ అధ్యాపకులతో చర్చించి ప్రయోగాలు ప్రారంభించాలని సూచించారు. అలాగే తాము చేయాలనుకుంటున్న దానిని ఇతర వ్యాపార సంస్థలు ఎలా చేస్తున్నాయో కూడా అధ్యయనం చేయాలన్నారు. ఓయో ఆలోచనలకు సాంకేతిక నైపుణ్యాలను జోడించి వినియోగదారులను ఆకర్షిస్తున్నట్టు ఆయన చెప్పారు.

తాము ఈ స్థాయికి రావడానికి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చామని, దేశవ్యాప్తంగా ఉన్న తమ నెట్వర్క్ హోటళ్లపై బోర్డులు పెట్టడం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, రహదారులపై చిన్న బూత్లు పెట్టి బుకింగ్ చేయడం ద్వారా ప్రాచుర్యం పొంది, వినియోగదారుల మన్ననలను చూరగొన్నట్టు పేర్కొన్నారు. ఓయోలో తన ప్రస్థానం గురించి చెబుతూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, వైఫల్యాల నుంచి నేర్చుకుంటూ నిరంతరం ప్రయోగాలు చేస్తూనే ఉన్నామని చెప్పారు. వైఫల్యాలను సునాయాసంగా స్వీకరించండి, నేర్చుకుంటూ ఉండండి, సమతుల్య విధానాన్ని కొనసాగించండి అని కవికృత్ సూచించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ చదవాలనేది తన అభిలాష అయినా, ఫైనాన్స్ చదివానని, తన వృత్తిజీవన ఆరంభంలోనే వ్యాపార అభ్యాసంలోకి అడుగిడినట్టు ఓయో సీఈవో చెప్పారు. జీవితాన్ని క్రికెట్ బంతితో పోలుస్తూ, ఆ బంతిని ఆడడమే జీవితం అనే హార్డ్వేరు కూడా తాను నేర్చుకున్నట్టు విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. సోషల్ మీడియా వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దానిని తెలివిగా, అవసరమైన మేరకే వినియోగించుకోవాలని, వీలయినంత వరకు దూరంగా ఉండడమే మేలన్నారు.

ఓయో సేవలపై ప్రశంసలతో పాటు విమర్శలు కూడా వస్తుంటాయని, వినియోగదారుల నుంచి నేరుగా అందే ప్రతిస్పందనను సమీక్షించి, తదనుగుణంగా హోటల్ ర్యాంకింగ్స్ లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కవికృత్ చెప్పారు. విద్యార్థులను ప్రశ్నలడిగేలా ప్రోత్సహిస్తూనే, వారిని ఆకట్టుకునేలా జవాబులిచ్చారు. వర్ధమాన వ్యాపారవేత్తలకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఈ కార్యక్రమం ప్రాంగణాల వెలుపల ప్రపంచాన్ని అన్వేషించడానికి ప్రేరణనివ్వడంతో పాటు స్పష్టత ప్రాముఖ్యత, ఆవిష్కరణల పట్ల ఉత్సాహలను పెంచిందనడంలో అతిశయోక్తి లేదు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్పీపీ) విజిటింగ్ ఫ్యాకల్టీ కవితా శర్మ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వినయ్ కుమార్ అతిథిని సత్కరించారు.



# డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

- **అధికారులను కోరిన కార్పొరేటర్స్ సింధు ఆదర్శ్ రెడ్డి**
- **రైతు బజార్ పనులను పరిశీలించిన కార్పొరేటర్**

**పటాన్ చెరువిశాలభారతి:** డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని భారతి నగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ రెడ్డి అధికారులను సూచించారు. శుక్రవారం కార్పొరేటర్ సింధు డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలో జలమండలి, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు. మ్యాక్ సొసైటీ కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్యను పరిశీలించారు. మ్యాన్ హోల్స్ ని శుభ్రం చేయించాలని, కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ల కోసం ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపాలని జలమండలి అధికారులకు ఆదేశించారు. ఓపెన్ డ్రైన్ పనులకు ప్రతిపాదనలు పెట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు కోరారు. అనంతరం బొంబాయ్ కాలనీలో నిర్మాణ దశ లో ఉన్న రైతు బజార్ పనులను ఆమె పరిశీలించారు.రైతు బజార్ లో వెజిటబుల్, ఫిష్, చికెన్ దుకాణాల విషయంలో పలు సూచనలను చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివ కృష్ణ, ఇంజినీరింగ్ శాఖ ఎస్ఈ శంకర్, డిఈ నరేందర్, ఏఈ. చంద్రశేఖర్, మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు నాగేశ్వర్ రావు, శ్రీనివాస్, రామ రావు, కాలనీ వాసులు హుస్సేన్, సలీం, బిఆర్ఎస్ నాయకులు జైపాల్, రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# కంగ్రాట్స్..సత్తన్న

**కుర్ర సత్యనారాయణకు బాల్ రెడ్డి శుభాకాంక్షలు**

**బొల్లారం మున్సిపాలిటీవిశాలభారతి :** గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను జిన్నారం మాజీ జడ్పిటిసి, బీఆర్ఎస్ నేత కోలన్ బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని సత్యనారాయణ నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పదవులలో పటాన్ చెరు నియోజకవర్గానికి పెద్దపీట వేసిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప, మాజీ ఎంపిటిసి రత్నం, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రముఖులు

**పరామర్శించిన సునీత లక్ష్మారెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రేవంత్ రెడ్డి సోదరులు కృష్ణారెడ్డి, జగదీశ్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ**



**పటాన్ చెరువిశాలభారతి:**
పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికు శుక్రవారం పలువురు ప్రముఖులు తమ సానుభూతిని తెలిపారు. మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందిన నేపథ్యంలో వారు ఎమ్మెల్యే, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సోదరులు కృష్ణారెడ్డి, జగదీశ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, జిన్నారం జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, తదితరులు పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి సానుభూతిని ప్రకటించారు.



# కమిషనర్ ను సన్మానించిన కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాలభారతి:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డిని 6వ వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి సన్మానించారు. అనంతరం 6వ వార్డ్ లోని తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. త్వరలోనే సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు బొల్లారంలో కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..**

**- బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** శనివారం నాడు బొల్లారంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను ఉదయం 11 గంటలకు పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ చెక్కులు పంపిణీ కార్యక్రమం మునిసిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై అందుకోవాల్సిందిగా ఆయన కోరారు.



# తెలంగాణలో 'కర్ణాటక వ్యూహం' ఫలితాలు పునరావృతం

- **కలిసి కట్టుగా పని చేస్తే తెలంగాణ 'హస్త' గతం**
- **ఏఐసీసీ కార్యదర్శి, కర్నాటక రాష్ట్ర మంత్రి బోసురాజు**
- **బెంగుళూరులోని సచివాలయంలో బోసురాజును కలిసిన 'గాలి అనిల్'**

**పటాన్ చెరు, విశాలభారతి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని.. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఏఐసీసీ కార్యదర్శి, కర్ణాటక నీటిపారుదల శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి బోసురాజు సూచించారు. బోసురాజును టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగళూరులోని సచివాలయంలో బోసురాజును కలిసి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా గాలి అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఆయనకు సన్మానించారు. తెలంగాణలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై వారు చర్చించారు. భారాస ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బోసురాజు పేర్కొన్నారు. కర్నాటక తరహాలోనే ఎన్నికల వ్యూహాలనే తెలంగాణలో కాంగ్రెస్ అధిష్టానం అనుసరించనుందని, ఇక్కడా అవే ఫలితాలు పునరావృతం కానున్నాయని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేస్తే తెలంగాణను హస్తగతం చేసుకోవడం ఖాయమని బోసురాజు ధీమా వ్యక్తం చేశారు.





# పేదల సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి**
- **లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**పటాన్ చెరు,విశాలభారతి:** పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 1,80,500 రూపాయల విలువైన చెక్కులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపదలో ఆదుకుంటుందని అన్నారు. సంక్షేమ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ పాండురంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యూసఫ్ అలీ, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గొల్లగూడ శారదమ్మ

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కొత్త బస్టాండ్ ఆవరణలో గుర్తు తెలియని ఒక మహిళ దీనవస్థ స్థితిలో పడి ఉండడం బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాధిక గమనించారు. వెంటనే సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత, మాజీ వార్డు సభ్యురాలు గొల్లగూడ శారదకి సమాచారం అందించారు. తక్షణమే ఆమె శారద స్పందిస్తూ అనాధ మహిళగా తీవ్ర గాయాలతో ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రధమ చికిత్స చేయించారు. వివరాల్లోకెళితే. మహబూబ్నగర్ జిల్లా పాత కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ కొద్ది కాలం క్రితం బొల్లారంలో జీవనోపాధి కొరకు వచ్చినట్లు బాధి



తురాలు తెలిపింది. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స అందించుటకు శారద ఎంతగానో కృషి చేశారని చెప్పక తప్పదు మానవత్వాన్ని చాటుకున్న శారదను పలువురు అభినందిస్తున్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం





- **పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత**

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలో పలువురి ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వాసా శేఖరమ్మ, కోట లక్ష్మమ్మ, పులిగిల్ల బిక్షం ల కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నమస్తే తెలంగాణ విలేకరి బుస్సా శ్రీనివాసులు ని పరామర్శించడం జరిగింది. అనంతరం వెలిమినేడు గ్రామానికి చెందిన బొంగోని చెరువు గ్రామ పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ తండ్రి గోలి యాదయ్య మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, బట్టు ఐలేష్, అంతటి పారిజాత నరసింహ గౌడ్, ఏర్పుల పరమేష్, గోలి గణేష్ జంపాల వెంకన్న,అలే శ్రీహరి,నుతి సైదులు, జిట్టా బిక్షం, జిట్ట సైదులు ఉప్పలపల్లి సైదులు జీట్టా బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ ని కలిసిన బిజెపి నాయకులు

న్యూఢిల్లీ,విశాలభారతి: జాతీయ బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్ శుక్రవారం న్యూఢిల్లీ లోని జాతీయ బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ కు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు బాబు సుబ్రహ్మణ్యం,ఘనుగపాటి సూర్యనారాయణ శర్మ, శేష సాయి, సాయి కృష్ణ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ని ఘనంగా శాలువలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తేవడానికి బూత్ స్థాయి నుండి కష్టపడి పని చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా బిజెపి పట్ల ఆసక్తిగా ఉన్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం పనితీరు వైఫల్యాలను ప్రజల మధ్య ఎండా కడతామన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు.



భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని

## కాపాడేందుకు రాహుల్ పోరాటం

**టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్**

**తుంగతుర్తి,విశాల భారతి:** భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ పోరాటం చేస్తున్నరని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై రెండేళ్ల పాటు విధించిన సూరత్ కోర్టుశిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం హర్షించ దగ్గ విషయమన్నారు.పేదల పక్షాన నిలిచి అనేక పోరాటాలు చేస్తున్న రాహుల్ గాంధీకి దిగువ కోర్టు శిక్ష విధించిన తర్వాత వెంటనే బీజేపీ ప్రభుత్వం ఆయనపై అనర్హతా వేటు వేసి ఇల్లు ఖాళీ చేయించారని కానీ దేశ ప్రజలు రాహుల్ గాంధీని తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. కాగా తనపై విధించిన శిక్షపై గుజరాత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే అక్కడా ఆయనకు ఊరట లభించక పోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు స్టే విధించిందన్నారు. దింతో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని తిరిగి పొందుతున్నారని, లోక్ సభలో ప్రజాసమస్యలపై మళ్ళీ రాహుల్ గాంధీ గళం విప్పి కేంద్ర ప్రభుత్వ లోపాలను ఎండగట్టడం ఖాయమని అన్నేపర్తి జ్ఞాన సుందర్ అన్నారు.





## ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్,విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సాహించేందుకు వివిధ పంటలలో సబ్సీడీపై అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో ఆయిల్ ఫామ్, రైతుబంధు, రైతుభీమ ఎరువుల స్టాక్ పొజిషన్ వంటి అంశాలపై అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వివిధ పంటతోటలలో సబ్సిడీ పై ఆయిల్ ఫామ్ పంటలపై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సీడీలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు పంట తోటలపై ఆసక్తి కలిగేందుకు పంట మార్పిడి విధానంపై కలిగే లాభాలను తెలిపేందుకు తగు , సలహా, సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రోత్సహక చర్యలు చేపట్టాలన్నారు. ఇది పంటలు పండించే సమయం కావున ఫామాయిల్ పంటలపై రైతులు ఆసక్తి చూపే విధంగా వాటి ఉపయోగాన్ని రైతులకు తెలియజేసేలా జిల్లాలో 82 క్లస్టర్ లలో ప్రతి ఒక్క ఏ.ఈ.ఓ లు చురుకుగా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఏ.డి.ఎ లు క్రింది స్థాయి సిబ్బందితో ఖచ్చితంగా పనిచేపించేందుకు మానిటరింగ్ చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి పెండింగ్ లేకుండా కొత్తగా పట్టాలు పొందిన రైతుల యొక్క రైతుభీమా దరఖాస్తులను క్లస్టర్ల వారీగా త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతుబీమా కొరకు కావలసిన జిరాక్స్ ప్రతుల కొరకు రైతుల యొక్క వివరాలను జాబితాను రైతు వేదికలో పొందుపరచి త్వరగా ఆన్లైన్ చేయించాలన్నారు. ఏదైనా కారణంగా రైతు చనిపోతే రైతుభీమా అందించేందుకు నిర్ణీత సమయంలో అవసరమైన డాక్యుమెంట్లను పూర్తి చేసి త్వరగా ఆన్లైన్ చేయాలన్నారు. నెల వారీగా మండలాలలో ఎరువుల కొరత లేకుండా ప్రస్తుతం ఉన్న స్టాక్ పొజిషన్ చూసి మిగతా అవసరమైన ఎరువులను సోసైటీల ద్వారా రైతులకు అందించేందుకు నివేదికలు తయారు చేసి వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, హార్టీ కల్చర్ అధికారి సూర్యనారాయణ, ఎ.డి.ఏ లు, వివిధ మండలాల అగ్రికల్చర్ అధికారులు, ఏ.ఈ.ఓ. లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూలు పంపిణీ చేసిన సోమ సుందర్

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలం, ధర్మాపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న 50 మంది విద్యార్థిని,విద్యార్థులకు రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త,బిఆర్ఎస్ మండల నాయకుడు ఏల సోమ సుందర్ షులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ముడిదే రాము మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆర్థికంగా బలపడిన వాళ్ళు ప్రైవేటు పాఠశాలలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపుతున్నారని, కేవలం ఆర్థికంగా లేని వాళ్ళు మాత్రమే ప్రభుత్వ పాఠశాలకు పంపుతున్నారని, సిఎం కేసిఆర్ వచ్చాక ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్నాయన్నారు. మనఊరుమనబడి కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. పిల్లలందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఏల. సోమ సుందర్ కొనియాడారు.మంచిమనసుతో ముందుకొచ్చి పిల్లలకు షూలు పంపిణీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించిన పాఠశాల యాజమాన్యం. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉప్పుల రమేశ్ శర్మ,పాఠశాల చైర్మెన్ నూకల భారతమ్మ, గ్రామ సర్పంచ్ బజ్జూరి అశోక్,ఉపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, ఇరుకుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా

**నారాయణఖేడ్, విశాల భారతి:** గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటంలో భాగంగా ఆగస్టు 5న హైదరాబాద్లో నిర్వహించనున్న మహాధర్నా విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు అశోక్ అన్నారు. మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ నారాయణఖేడ్ లోని గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై తమ డిమాండ్స్ పరిష్కారం కోసం మహా ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 6 మేనేజ్మెంట్లలో ఉన్న గురుకుల ఉపాధ్యాయులందరికీ పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలని, అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలని, బదిలీలు పదోన్నతులు కౌన్సిలింగ్ షెడ్యూల్ ఇవ్వాలని, ఉపాధ్యాయులపై పని భారం మానసిక ఒత్తిడి తగ్గించాలని, కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్ లను ప్రత్యేకంగా నియమించాలని, ఆదివారం, పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలని, సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల వేతనం ఇవ్వాలని, అన్ని పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు హరి సింగ్ మండల కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యాయులు డానియల్, రాములు, జగన్నాథ్, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలను తనిఖీ

**మహబూబాబాద్ బయ్యారం, విశాల భారతి**: మహబూబాబాద్ జిల్లా బయ్యారం సెంటర్ వద్ద మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం డ్రంక్ డ్రయివ్, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్ ను బయ్యారం సిఐ బాబు రావు నేతృత్వంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి తోపాటు, శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇట్టి వాహనాల పై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై ఉపేందర్, గార్ల ఎస్సై వెంకన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**తుర్కయంజాల్, విశాలభారతి:** కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీనియర్ నాయకులు, చర్లపటేల్‌గూడ సర్పంచ్ రాంరెడ్డి పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం వట్నాల ధనుంజయగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాంరెడ్డి, మైసయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందుతున్నాయని, పథకాల విశిష్టతను ప్రజలకు మరింత తెలియజేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా తిరిగి ఎగరేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరు వెంకటేశ్, వెంకటాచారి, శ్యామల సురేష్, మర్రి శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి రమేష్, రాజుచారి, యాదగిరి, వెంకటేశ్‌గౌడ్, ధనమోని రవి, పిట్టల సురేష్, చెక్క పవన్, కానుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**మహబూబాబాద్ సీరోలు, విశాల భారతి:** విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం సీరోల్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఆనంతరం పోలీస్ సిబ్బందికి నీట్ టర్న్ ఔట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సై, ఎస్పీకి వివరించారు. పోలీస్ స్టేషన్ అవరణలో మొక్క నాటారు, అనంతరం ఎస్పీ అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతి రోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీస్ స్టేషన్ లోని వర్టికల్స్ నిర్వహణ, హెచ్ఆర్ఎంఎస్. ఆన్ లైన్ వినియోగించు విధానము, టీఎస్ సిఓపీస్, సిసిటీఎన్ ఎస్ ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే



తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, వారితో మర్యాద మెలుగలని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, కలిగి ఉండాలి అన్నారు. విధినిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు, మరిపెడ సీఐ ఎల్.రాజు, సీరొలు ఎస్.ఐ రమాదేవి, సీసీ చంద్రకాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన ఉషా దయాకర్ రావు

**పాలకుర్తి,విశాలభారతి:** పాలకుర్తి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మూల వెంకటేశ్వర్లు గౌడ్‌రమాదేవిల కూతురు సాత్వికకు కుమారుడు దీపక్‌లకు నూతన వస్త్రాలంకరణ వేడుకకు మాజీ ఎమ్మెల్యే డా.యన్. సుధాకర్‌రావుతో కలిసి చిన్నారులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్,ఎర్రబెల్లి రాఘావ రావు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తల్లిపాలు పసిపిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరం

**మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్**

**సూర్యాపేట,విశాల భారతి:** సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం ఎన్టీఆర్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, సైనిక్ పూరి కాలనీలలో గల అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు అవగాహన సదస్సులో మున్సిపల్ చైర్ పర్సన్ పెరమాండ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారము ఈ నెల 1నుండి 7వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో మెప్మా రిసోర్స్ పర్సన్ల భాగస్వామ్యంతో స్వయం సహాయక సంఘాలను భాగస్తులను చేసి వారం రోజులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేసి అన్నప్రసాన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ పి నాగమణి, అంగన్వాడి టీచర్లు డి ప్రభావతి,బి.పద్మ, బి.శిరీష,ఆర్పీలు విజయ రాణి రేణుక, రాణి,శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ మాసాబ్ చెరువుకు సహకరించండి



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం తలపెట్టిన స్వచ్ఛ్ మాసాబ్‌చెరువు స్వచ్ఛ్ తుర్కయంజాల్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మాసాబ్ చెరువు పరిసర ప్రాంతాలన్నీ శుభ్రం చేయడం నీటిలో ఉన్న చెత్తను తొలగించడం చెరువు చుట్టూ, గుడి చుట్టూ పొదలను తొలగించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, మాసాబ్‌చెరువు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## రాహుల్ అనర్హతపై సుప్రీంకోర్టు స్టే పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీటీసీ నోముల జనార్ధన్



**శాలిగౌరారం మాధారం ,విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై రెండేళ్ల పాటు సూరత్ కోర్టు విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల మాధారం ఎంపీటీసీ నోముల జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పేదల పక్షాన నిలిచి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తున్న

రాహుల్ గాంధీకి దిగువ కోర్టు శిక్ష విధించిన తర్వాత వెంటనే బీజేపీ ప్రభుత్వం ఆయనపై అనర్హతా వేటు వేసి ఇల్లు ఖాళీ చేయించారని ,దేశ ప్రజలు మాత్రం రాహుల్ గాంధీని తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. రాహుల్ పై విధించిన శిక్షపై గుజరాత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే అక్కడా ఆయనకు ఊరట లభించక పోవడంతో, సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని తిరిగి పొందుతున్నారని,లోక్ సభలో ప్రజాసమస్యలపై మళ్ళీ రాహుల్ గాంధీ గళం విప్పి కేంద్ర ప్రభుత్వ లోపాలను ఎండగట్టడం ఖాయమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆ పోరాటంలో భాగస్వామ్యం కావలసిన బాధ్యత భారత పౌరులపై ఉందన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సూర్య

- **భాధిత కుటుంబాలకు 50 వేల తక్షణ నష్టపరిహారం ఇవ్వాలి**
- **సురక్షిత ప్రదేశాల్లో పక్కా ఇండ్లు కట్టించాలి**



**గుండాల,విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి దనసరి సూర్య మండల అధ్యక్షులు ముత్యమాచారి నేతృత్వంలో కిన్నెరసాని,మల్లన్న వాగు వరద ముంపు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాలైన నరసాపురం, సాయనపల్లి,ముత్తాపురం లలో వరద భాదిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్ ల పంపిణీ కార్యక్రమం చెప్పట్టారు. బాధితులు మాట్లాడుతూ గత నెల కురిసిన భారీ వర్షానికి వరదలు రావడంతో ఇంట్లో సామాన్లు సురక్షత ప్రదేశాలకు చేర్చుకునే సమయం లేక ఇళ్లల్లో సామాగ్రి,విలువైన వస్తువులు,కూళి పని చేసి దాచుకున్న కొంత నగదు కూడా వరదకు కొట్టుకుపోయిందని,ఇల్లులు కూలిపోవడమే కాక ఇంకా కొన్ని ఇల్లులు వరద తాకిడికి కొట్టుకుపోయాయని,సర్వం కోల్పోయామని గ్రామస్థులు వారి బాధను పుట్టెడు దుఃఖం తో సూర్యన్నకి వివరిస్తూ రోధించారు. ప్రతీ సంవత్సరం వరదలు వస్తున్నాయి ఇలాగే వచ్చి ఎంతో కొంత సహాయం చేస్తున్నారు కానీ మాకు శాశ్వత పరిస్కారం కావాలని బాధితులు వారి సమస్యను వివరించారు.ఆ వరద బాధితుల బాధ తెలుసుకున్న సూర్య గత నెల 26 తారీకున వచ్చిన వరదలకి గుండాల మండలంలో చాలా ఇల్లు నీటమునిగి కొట్టుకొనిపోవడం వాటితో పాటు బాధితులు విలువైన వస్తువులు కూడా కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వరదల వల్ల నష్టపోయిన భాదిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద 50 వేల రూపాయలను వెంటనే అందించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి గుండాల మండలానికి చెందిన చిరు వ్యాపారస్థులయినటువంటి గజంగి ఉష వరద బాధితుల సహాయార్థం 5వేల రూపాయలు సూర్యకు అందించారు. సీతక్క, సూర్య చేసే సేవా కార్యక్రమాలకు మెచ్చి తన వంతు సహాయంగా నగదును బాధితుల సహాయార్థం ఇస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలెబోయిన ముత్తయ్య,ఎంపీటీసీ కృష్ణారావు,కిసాన్ సెల జిల్లా కార్యదర్శి సంజీవరావు,గుండాల మండల కాంగ్రెస్ నాయకులు పాపారావు,రమేష్, జోగయ్య,గుండాల మండల యువజన అధ్యక్షులు దుర్గ,ఎన్ యస్ యు ఐ పవన్, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యారం నాగిరెడ్డి,పోతిరెడ్డి కోటిరెడ్డి, రావుల కృష్ణ,రహీమ్ ఖాన్,సతీష్ ,మహిళా నాయకురాలు తేజవత్ దేవి,మండల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.







## సీఐటీయూ కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**దేవరుప్పుల ,విశాల భారతి:** రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజుల నుండి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు.గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు అన్ని మండలాల కేంద్రాల్లో సీఐటీయూ అనుబంధ సంఘాల కమిటీలు మద్దతు ఇవ్వడమే కాకుండా ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగానే నేడు జరిగే గ్రామపంచాయతీ కార్మికుల 'ఛలో పాలకుర్తి మహాధర్నా'కు జెఏసి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రత్యక్షంగా పాల్గొంటుందని పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,సీఐటీయూ మండల అధ్యక్షుడు బస్వ రామచందర్ లను ఈ రోజు ఉదయం తెల్లవారుజామున 4:30 గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## రైతుల పాలిట ఆపద్బాంధవుడు కేసీఆర్

**కరకగూడెం, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీ ఆర్ ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో రఘునాథపాలెం గ్రామపంచాయతీ లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా. కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు.రైతు బాంధవుడుగా పేరుగాంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచారు అన్నారు. ప్రకటించినటువంటి రైతు లక్ష రుణమాఫీ పథకానికి రైతులు పెద్ద ఎత్తున హాజరై ఈ పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు మరియు కార్యక్రమాలు మన తెలంగాణ రాష్ట్రం లో ఒక్క కేసీఆర్ కే సాధ్యం అని అన్నారు. రాబోయే కాలంలో కూడా మళ్ళీ కెసిఆర్ దే గెలుపు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు పులి రాంమూర్తి తంతానపల్లి సత్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టీమల్ల ప్రవీణ్ కుమార్ పులి సమ్మయ్య నర్సింగ్ లింగయ్య నిరంజన్ కావేరి శ్రీను జాడి రవి యమంకి ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు స్టే పట్ల సంబరాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**భద్రాచలం ,విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పై మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష పై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి సందడి చేసిన భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా,అనైతికంగా కేసులు పెట్టిన బిజెపి నాయకులకు ఇది చంపదెబ్బ లాంటిదని, సుప్రీంకోర్టు స్టే విధించడం దేశ ప్రజల విజయమని, పార్లమెంటు వేదికగా దేశ ప్రజల సమస్యలపై పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ సిద్ధమవుతారన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందని మత సామ్రాస్యాన్ని కాపాడుతుందని మహిళలకు రక్షణ ఉంటుందని సగటు మనిషి ప్రజాస్వామ్య బద్ధంగా జీవించే స్వేచ్ఛ ఉంటుందని రాజ్యాంగాన్ని కాపాడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ఎస్సి అధ్యక్షులు చింతిరేల రవికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,భోగాల శ్రీనివాస్ రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు,బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్,రేపూరి జయరాజు,సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరెల సుధీర్, ఎడారి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ పాల్ సింగ్ ను సన్మానం చేసిన జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి విశాల భారతి:** జనగాం జిల్లా ,పాలకుర్తి మండల ప్రజలకు గత 20 నెలలుగా నిరంతరంగా సేవలు అందించిన తహసిల్దార్ పాల్ సింగ్ నల్గొండ జిల్లా శాలిగౌరవరం మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా పాలకుర్తి మండల సేవల అందించిన సందర్భంగా వారికి జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాల్ సింగ్ తమ వృత్తి రీత్యా ప్రజలకు సేవలు మరింత అందించే విధంగా ఉన్నంత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు



# వలస కూలి మేస్త్రి దారుణ హత్య

- **10 లక్షల పై వరకు చోరీ**
- **నేరస్తులను పట్టుకుని కఠిన శిక్ష పడేలా చేస్తాం**
- **భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర**

**రామన్నపేట,విశాల భారతి:** వ్యవసాయ నాటు పనులకు కూలీలను సమకూర్చే మేస్త్రి దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని నిదానపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. చుట్టుపక్కల గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా చెందిన వారణాసి లింగయ్య (46) వ్యవసాయ కూలీలను సమకూర్చి వాళ్ళతో పని చేయిస్తూ మేస్త్రిగా జీవనం సాగిస్తున్నారు. నాటు వేసే పనులు దగ్గర పడటంతో కూలీలకు ఇవ్వడానికి రైతుల వద్ద నుండి రావలసిన డబ్బులను వసూలు చేసే పనిలో ఉన్నాడు. గురువారం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేశాడు. రైతుల నుండి వచ్చిన కూలీ డబ్బులు 10 లక్షల పై వరకు ఉంటాయి. నిదానపల్లెలో ఒక కిరాణం షాప్ లో కూరగాయలు తీసుకొని తన టీవీఎస్ ఎక్సెల్ 29బీ 6610 పై కూలీ పని చేసే చోటుకు వెళుతుండగా గుర్తు తెలియని దుండగులు అతని తలపై బండ రాయితో కొట్టి చంపి అతడి వద్ద ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లారు. కుటుంబ సభ్యులు కూలీలు అతని ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా ఎత్తకపోవడంతో అతని కోసం గాలింపు చేపట్టారు ఆచూకి లభించకపోవడంతో అదే రాత్రి మృతుని కుమారుడు మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియచేశాడు. శుక్రవారం ఉదయం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన రైతు వ్యవసాయ భావి వద్దకు వెళ్ళగా తమ సమీపంలో మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం కు చేరుకొని పంచనామ నిర్వహించారు. బండరాయితో తల మెడ మరియు వీపు భాగాలపై బలంగా బండ రాయితో కొట్టిన ఆనవాళ్లను గుర్తించారు. క్లూస్ టీం డాగ్స్ ను రప్పించి ఆధారాలు సేకరించి నేరస్తులను పట్టుకొని కఠిన శిక్ష పడేలా చేస్తామని తెలిపారు. మృతునికి భార్య సైదమ్మతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకుంటామని భువనగిరి డీసిపి రాజేష్ చంద్ర అన్నారు. ట్రైన్ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ ఏసీపీ మొగులయ్యతో కలిసి సంఘటన స్థలమును పరిశీలించారు ఆయన వెంట రామన్నపేట సిఐ మోతిరామ్ ఎస్ఐ లక్ష్మయ్యలు ఉన్నారు.



## దశ దిన కార్యక్రమానికి పిల్లుట్ల రఘు అన్న చేయూత

**ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జి కుక్కల వెంకన్న**

**గరిడేపల్లి,విశాల భారతి:** గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కంతి నాగయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.వారి కుమారులు హేమంత్,కౌశిక్,భార్య రజిత కుటుంబ సభ్యులకి రఘు అన్న ఆదేశాల మేరకు 5 వేల రూపాయలు ఓజో ఫౌండేషన్ ఇంచార్జీ కుక్కల వెంకన్న అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు అన్న సేవలు గ్రామంలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తారని హుజూర్నగర్ ఇన్చార్జ్ కుక్కల వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ ఇంచార్జీ కుక్కల వెంకన్న,వల్లపుదాసు జోష్ గౌడ్, పోలిశెట్టి రామకృష్ణ ,మంద శేఖర్,కంతి సైదులు,సిద్ధు,మన్మధు, సంతోష్, విగ్నేష్, సందీప్ గ్రామ పెద్దలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్

**చిట్యాల,విశాలభారతి:** ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో పోలీసులు ముందస్తుగా ఏఎన్ఎంలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు .ఈ సందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కూడా ప్రాణాలకు తెగించి ఉద్యోగాలు చేస్తే మా సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఉద్యోగాలను క్రమబద్ధీక రించకుండా కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తుంటే ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. అరెస్టు అయిన వారిలో ఈసీ ఏఎన్ఎం బద్దుల స్వరాజ్యం, సరళ, స్వప్న విజయ శైలజ ,రిదిక లు తదితరులు ఉన్నారు.



## రాజకీయం కోసం మమ్మల్ని బలిపెట్టొద్దు

# బిల్లును ఆమోదించాలి

**టీఎంయూ నేత థామస్ రెడ్డి**

**నిజామాబాద్,విశాల భారతి:** ఎన్నో ఏండ్ల నిరీక్షణ ప్రాణాలకొడ్డి తెలంగాణ ఉద్యమంలో పోరాటం. ఎందుకు.? తమ భవిష్యత్తు బాగుటుందని,ఎన్నో త్యాగాల తర్వాత సీఎం కేసీఆర్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం. తమ బతుకుల బాగుపడ్డాయని పండుగ చేసుకున్నారు.

43వేల కుటుంబాల్లో వెలుగు నిండాయని ఎంతో సంతోషపడ్డారు. ఆ ఆనంద క్షణాలు కొన్ని రోజులే అన్నట్టు గవర్నర్ కీలకమైన ఈ బిల్లుకు మోకాలడ్డేశారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా కేసీఆర్ ఆర్టీసీ కార్మికుల బాగు కోసం తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయ కోణంలో చూశారు గవర్నర్ తమిళి సై ఇది రానున్న ఎన్నికల్లో బీఆరెస్‌కు లబ్ది చేకూరుస్తుందని భావించారు. దీంతో సహజకంగానే ఆమె దీనిపైనా పీటముడి వేశాడు. టూర్‌లో ఉన్నాననే సాకు చూపారు. మరోసారి ఆ బిల్లు మా దగ్గరకే రాలేదని బుకాయించారు. అధ్యయనం చేయాలి అంటూ కాలయాపనతో అసలుకే ఎసరు పెట్టే కుట్రకు ఒడిగట్టారు గవర్నర్. ఈ కుట్రను గమనించిన ఆర్టీసీ కార్మికులు గవర్నర్‌పై కన్నెర్రచేశారు. తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

శనివారం అన్ని జిల్లాల్లోని డిపోల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని, నిరసన చేపట్టాలని నిర్ణయించారు. ఈమేరకుఆర్టీసీ ప్రధాన కార్యదర్శి టీఎంయూ లీడర్ థామస్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు. గరవ్నర్‌ను తన పద్ధతి మార్చుకుని వెంటనే బిల్లుకు ఆమోదం తెలపాల్సిందిగా డిమాండ్ చేశారు. ఏపీలో ఇరత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ జరిగినప్పుడు లేని నష్టం, బాధ తెలంగాణలో ఎందుకు జరుగుతుందని, అష్టకష్టాలు పడి, ప్రాణాలు త్యాగం చేసి ఆర్టీసీ కార్మిక కుటుంబాలు బాగుపడాలని గవర్నర్‌కు లేదా అని ఆయన మండిపడ్డారు. శనివారంతో అసెంబ్లీ సెషన్ ముగియనుండటంతో కచ్చింతంగా ఆలోపు దీనిపై ఆమోద ముద్ర వేయాలని, ఆమె అందుబాటులో లేకున్నా.. ఇక్కడున్న సిబ్బందితో ఈ బిల్లుపై ఆమోద ముద్ర వేయవచ్చని, ఇలాంటివి గతంలో జరిగాయని గుర్తు చేస్తున్నారు. కావాలని కుట్ర పూరితంగా తమ పొట్టకొట్టి నడిబజారులో తమ బతుకులను వేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోవైపు సీఎం కేసీఆర్‌ను కూడా దీనిపై ఆర్డినెన్స్ జారీ చేయాల్సిందిగా కోరారు.





# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు**

**మహబూబాబాద్ విశాల భారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ చేపట్టిన జీపు యాత్ర ముగింపు సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యరంగ సమస్యలు పరిష్కరించకుండా ఎక్కడి గొంగడి అక్కడే వేసినట్టుగా వుందని, అదేవిధంగా దశాబ్ది ఉత్సవాల పేరు మీద వందల,వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రజా ధనాన్ని వృధా చేస్తూన్నారు. తప్ప, పెండింగ్లో ఉన్నటువంటి 5 వేల కోట్ల స్కాలర్షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల కు అన్యాయం చేస్తున్నారని వారు వాపోయారు. అదేవిధంగా రాష్ట్రంలో 612 మండలాలకు 596 మండలాల్లో ఎంఈఒ లు లేరని అవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఖాళీగా వున్న టీచర్ పోస్టులు ,డీఈవో పోస్టులు భర్తీ చేయడంలో పూర్తిగా విపలం అయిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలని,ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన నెలలు కావస్తున్న ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యునిఫాంస్ అందించలేదని అవేదన చెందారు. తక్షణమే విద్య రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దమెర కిరణ్,జిల్లా అధ్యక్షులు మధు,జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య,ప్రకాష్,జ్యోతి,నాయకులు వీరబాబు,జ్యోతి బాస్,సింహాద్రి,శ్రావణి,మహేశ్వరి,సౌమ్య,రాజేష్,అమీర్, వీరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మల్కాజ్గిరి ఏసీపీ నరేష్ రెడ్డి**

**మేడిపల్లి,విశాల భారతి:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఏసిపి నరేష్ రెడ్డి అన్నారు. రాచకొండ కమిషనరేట్ ,మేడిపల్లి పోలీస్ స్టేషన్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాబోయే ఆది సోమవారాలలో జరిగే బోనాల పండుగ సందర్భంగా పోలీస్ స్టేషన్లో బోనాల టెంపుల్ కమిటీలు, ఫలహారము,తొట్టెల ఊరేగింపు నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసిపి హాజరై పండుగను భక్తి, శ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని, సౌండ్ సిస్టం తగిన మోతాదులో ఏర్పాటు చేసుకోవాలని, మహిళల రక్షణ కోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశామని ఎలాంటి సమస్య వచ్చినా పోలీసు వారిని సంప్రదించాలని తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ గోవర్ధనగిరి మాట్లాడుతూ బోనాలు ,తొట్టెల ఫలహారం బండి ఊరేగింపులలో అందరూ సోదర భావంతో మెలగాలని ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా అనుకున్న టైం ప్రకారం అనుకున్న రూట్ లలో పూర్తి చేయాలని, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి క్రైమ్ ఇన్స్పెక్టర్ రాము సార్, సెక్టార్ ఎస్సైలు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టెంపుల్ కమిటీలు పలహారం తొట్టెల ఆర్గనైజర్స్ దాదాపుగా వందమంది పాల్గొన్నారు.



## జి. ఎస్ శంకర్రావును అభినందించిన గ్రీన్ భద్రాద్రి



**భద్రాచలం,విశాల భారతి:** ప్రముఖ పర్యావరణ ప్రేమికులు జిఎస్ శంకర్రావు ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జిఎస్ శంకర్రావుని గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి నీ భద్రాచలంలో ఏర్పాటు చేయడంలో జిఏ శంకర్రావు కృషి మరువలేనిదన్నారు. గ్రీన్ భద్రాద్రికి ఎంతోకాలంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న శంకరరావు సన్మానించారు. ఎంతో గర్వకారణమని స్పష్టం చేశారు.భద్రాచలం ఏజెన్సీలో ఎన్నో రకాలుగా ప్రభ శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలందించారని గుర్తు చేశారు. ప్రధానంగా వరదల సమయంలో శంకర్ రావు చేసే సేవలు మరువలేనివన్నారు.

## విద్యాసంస్థలలో అకాడమిక్ వాతావరణం నెలకొల్పాలి

**రిజిస్టర్ ఆచార్య ఎం.యాదగిరి**

**నిజామాబాద్,విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల ప్రధాన ఆచార్యుల సమావేశానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య. ఎం. యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో అన్ని విద్యాసంస్థలలో అకాడమిక్ వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. కోవిడ్ కాలంలో విద్యావ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని కళాశాల యజమానులు దార్శనికతతో దాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అత్యంత క్రమశిక్షణతో నిర్వహించే తరగతి గది ప్రధాన భూమిక పోషిస్తుందని తరగతి గది ద్వారానే విద్యార్థులలో విజ్ఞానంతో పాటు సామాజిక, నైతిక, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించవచ్చునని సూచించారు. దీనికి విద్యార్థికి అధ్యాపకులకు తరగతి గదిలో ఆరోగ్యకరమైన సజీవ సంబంధాలు ఉండే వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పూర్తిస్థాయి అర్హులైన విషయ నిపుణులను ఎంపిక చేసుకొని విశ్వవిద్యాలయం నుండి అనుమతి పొందాలని పేర్కొన్నారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలల బకాయిలను సకాలంలో చెల్లించాలని కళాశాలలో పటిష్టమైన ల్యాబ్, గ్రంథాలయ సౌకర్యాలను పునరుద్ధించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అకస్మాత్తుగా తనిఖీలు ఉంటాయని నిబంధనలు పాటించని కళాశాలపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ డా. అతిక్ సుల్తాన్ గోరి తో పాటు విశ్వవిద్యాలయ పరిధిలోని 60 కి పైగా కళాశాల ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటర్లు చోరీ

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మరెడ్డి కిషోర్ రెడ్డి ,అమ్మనబోయిన మహా లక్ష్మమ్మకు చెందిన రెండు విద్యుత్ మోటర్లును గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు,వాటి విలువ సుమారు 50 వేలకు పైగా ఉంటుందని బాధిత రైతులు పత్రికల వారికి చెప్పారు. చోరీపై నడిగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.



## చాకలి ఐలమ్మ మనుమడు రామచంద్రయ్యకు పరామర్శ

**పాలకుర్తి,విశాల భారతి:** గత కొద్దిరోజులుగా గుండె నొప్పితో బాధపడుతున్న చాకలి ఐలమ్మ మనుమడు రామచంద్రయ్యను చాకలి ఐలమ్మ సంఘము బృందం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం గురించి ,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సంఘము ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్,ఆధ్వర్యంలో 2007 నుండి చాకలి ఐలమ్మ భావజాల వ్యాప్తి,పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ,చాకలి ఐలమ్మ పై ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిరంతరం ఆమె సేవల కోసమే కృషిని గుర్తించిన ఐలమ్మ మనుమడు రామచంద్రయ్య త్వరగా కోలుకొని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కొలకులపల్లి రాధిక,రాష్ట్ర ప్రతినిధి పగిళ్ళ సందీప్, ఐలమ్మ ముని మనవడు సంపత్, శ్వేత పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట మండలంవెల్లంకి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కర్రే యాదమ్మ {65}, బుడ్డ పాపయ్య {80}, నకిరేకంటి చంద్రయ్య {40} కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పరామర్శించి ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రే రమేష్, ఎడ్ల నరేందర్ రెడ్డి, జింక శేఖర్,కర్రే సంతోష్, ఎడ్ల సంజీవరెడ్డి, రాపోలు ఎల్లయ్య, పినికేసి గోపాల్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, బుడ్డా బిక్షం, కాకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

**గరిడేపల్లి,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అని సర్వారం పి ఎ సి యస్ చైర్మన్ వీరం రెడ్డి శంభిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న సర్వారం సహకార సంఘం నుందు రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించినందుకు రైతులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పిఏసి ఎస్ చైర్మన్ తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, రైతులందరూ ఎవరు అధైర్య పడకుండా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ 24 గంటలు ఉచిత విద్యుత్తు సకాలంలో రైతు బీమా, రైతుబంధు, సబ్సిడీ ధరలపై ఎరువులు విత్తనాలు ప్రతి ఒక్కటి అందజేసిందన్నారు. కొంతమంది కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు కొత్త బిచ్చగాళ్లకు పోద్దే మెరుగనట్లు ఏదేదో మాట్లాడుతున్నారని ,ఎవ్వరు వచ్చినా చేసేది ఏమీ లేదని అన్నారు. రానున్న రోజుల్లో రైతులందరూ, రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులందరిని అఖండ మెజార్టీతో గెలిపించే దిశగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గుగులోతుకృష్ణా నాయక్, స్థానిక సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధానీ సైదులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి ,ముచ్చపోతుల కృష్ణ ,నట్టే సైదయ్య, ఎంపీటీసీ రాములు నాయక్ ,శోభన్ బాబు, జయరాం నాయక్ ,వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, రాములు ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం



**పాలకుర్తి,విశాల భారతి:** పాలకుర్తి స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయములో శుక్రవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని శ్రీగణపతిస్వామివారికి మరియు, శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతా అభిషేకం, పట్టువస్త్రలతో మరియు సుగంధద్రవ్యలతో విశేష అలంకరణ,శ్రీ లలితా సహస్రనామ పారాయణం నీరాజన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్**

**నల్గొండ,విశాల భారతి:** బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5 ,6 తేదీల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని నిరాహార దీక్షలను నల్గొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్ నందున నిర్వహించడం జరుగుతుంది దీక్షని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బిసి,ఈబీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, బి.సి. సంక్షేమ వసతి గృహాలకు అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేసి, అందరి విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలన్నారు. ఇంజనీరింగ్, పి.జి., డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే ఎస్సి,ఎస్టీ,బిసి,ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20 వేల రూపాయల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియింబర్స్మెంట్ రేటు రూ.1800/ నుండి 15,000/ రూపాయలకు పెంచాలని,కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1500/ నుండి 3,000/ రూపాయలకు, పాఠశాల ఎస్సి,ఎస్టీ,బిసి హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100/ నుండి 2,000/ రూపాయల వరకు పెంచాలన్నారు. బి.సి. లకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి. గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కాళాశాలలు మంజూరు చేయాలని తెలిపారు.ఇటీవల ముఖ్యమంత్రి బి.సి.లకు 33 బి.సి.గురుకుల పాఠశాలలు, 15 బి.సి. గురుకుల డిగ్రీ కళాశాలలు మంజూరు చేశారు. బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న నాయకత్వంలో 120 బి.సి. గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని పోరాడుతున్నామన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున కళాశాల మరియు పాఠశాల వసతి గృహాలను అదనంగా మంజూరు చేయాలని,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నెలకు ఒక సారి వైద్య పరీక్షలు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో నల్గొండ మండల వైస్ ఎంపీపీ జిల్లాపెల్లి పరమేష్, యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగుల వంశీ చందు యాదవ్ ,కాంగ్రెస్ యువజన నాయకుడు చర్లపెల్లి గౌతమ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్ ,రమేష్ ఆక మహేష్ ,అబ్బనబోయిన స్వామి ,కిరణ్ ,అంజి ,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం కెసిఆర్ డ్రామా

- ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం,విశాల భారతి :** ఆర్టీసీ సిబ్బంది రెండు నెలలుగా సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్ ఇప్పుడు ఆర్టీసీ విలీనం చేయడం కేసీఆర్ డ్రామా అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొనని మాట్లాడుతూ ఉన్నట్టు ఉండి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అనడం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆడుతున్న డ్రామాలు అని ఆర్టీసి వారు రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు మయ మాటలు చెప్పి విలీనం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎప్పుడో ఆర్టీసినీ ప్రభుత్వంలో విలీనం చేయాలని చెప్పుకుంటూ వస్తూనే ఉందని ఈ రకంగా చూసుకుంటే నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పలకల పంపిణీ

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 1వ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మంకాల బాలయ్య వారి బార్య జ్ఞాపకార్థం పలకలు, బలపాలని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్ముందు కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పెరిక రేణుక, మంకాల శ్రీను గోవర్ధన్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

**పెద్దకాపు మృత దేహానికి నివాళులర్పించిన తెలుగుదేశం శ్రేణులు**



**భద్రాచలం,విశాల భారతి:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాయకులు ఎడ్లపల్లి పెదకాపు పార్థివ దేహాన్ని శుక్రవారం ఉదయం భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్ షేక్ అజీమ్, ఖమ్మంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము అబినేని శ్రీనివాస్ కుంచాల రాజా రామ్ ఎన్ఎస్ఎన్ చౌదరి నూతన పార్టీ దాసన్న తదితరులు పాల్గొని పెద్ద కాపు పార్థివ దేహాన్ని తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎడ్లపల్లి పెద్దకాపు పార్టీకి పార్టీ కార్యకర్తలకు ఎనలేని కృషి చేశారని అదేవిధంగా పార్టీ కోసం ఆయన తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేశారని కొని ఆడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన కుటుంబ సభ్యులకు మనోధారాన్ని ఇవ్వాలని కోరారు.



## బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ని జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం హైదరాబాద్ కు చేరుకున్న బండి సంజయ్ కుమార్ ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్,ముఖ్య నాయకులు,అనుచరులు, వందలాది మంది కార్యకర్తలతో శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## నాడు గాలి తీసి నేడు ఊపిరి పోస్తాడా

**మధుయాష్కి మళ్లీ రాకపై మస్తు డౌట్లు**



**నిజామాబాద్,విశాల భారతి:** గత పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తు పార్టీకి హ్యాండిచ్చి జిల్లాలో బిజెపి కమల వికాసానికి దోహదం చేసి అరవింద్ గెలుపునకు బహిరంగ రహస్యంగానే పనిచేసిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మళ్లీ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వేదికలపై చాలాకాలం తర్వాత ప్రత్యక్షమవడం పై కాంగ్రెస్ శ్రేణుల్లో ఎన్నో సందేహాలు వ్యక్తమవు తున్నాయి. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో నిలిచిన మధుయాష్కి తానేలాగూ గెలువలేనని తీరా బరిలో నిలిచాక కాంగ్రెస్ పార్టీకి చెయ్యి ఇచ్చి బిజెపి గెలుపుకు దోహదపడి కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ను మరిన్ని కష్టాల్లోకి నెట్టేసి చెక్కేశాడని తద్వారా కాంగ్రెస్ పార్టీని నీరుగార్చాడని ఆ పార్టీ నేతలే ఎన్నోసార్లు దుమ్మెత్తి పోశారు. జిల్లా కాంగ్రెస్లో నైరాస్యాన్ని నింపిన మధు యాష్కీ కి కాంగ్రెస్ అధిష్ఠానం ఏకంగా ప్రచార కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఇది వరకే పెదవి విరుపుతో ఉన్నాయి. కార్యకర్తలు ఇలాంటి పెదవి విరుపులు ఉండగా ప్రచార కమిటీ చైర్మన్గా మధుయాష్కి మాత్రం జిల్లాకు ముఖం చాటేసినట్టుగానే ఉండిపోయాడు. చాన్నాళ్ళ తర్వాత గురువారం ముత్యాల సునీల్ రెడ్డి స్వాగత సభలో మధుయాష్కి పునర్దర్శనం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. నాడు కాంగ్రెస్ పార్టీ గాలి తీసిన మధు యాష్కి గౌడ్ మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి ఉదుతాడు అంటే ఎలా నమ్మేది అనే డౌట్లు నెలకొన్నాయి.




## నేడు రైతు భీమా దరఖాస్తుకు చివరి రోజు

**పాలకవీడు విశాలాభారతి:** 20232024 సంవత్సరానికి గాను రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 5 శనివారం చివరి తేదీ కావున కొత్త రైతులు ఇంకా ధరకాస్తు చేసుకోని అర్హులైన రైతులు అందరూ రైతు వేదిక లో గానీ లేదా పాలకీడు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్ని వ్యవసాయ అధికారి బి.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగించాలి

**మోతె,విశాల భారతి:** గంట లోపు బిడ్డకు మూర్రు పాలు పట్టించాలని సిడిపి ఓ శ్రీవాణి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరు నెలల వరకు పిల్లలకు తల్లి పాలు తాగించాలని పిల్లలకు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా వైరస్ ల వంటివి దారి చేరకుండ తల్లి పాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు తల్లులు తప్పకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆరోగ్య సిబ్బంది చేసే సలహాలు సూచనలు పాటించి తల్లి బిడ్డలు క్షేమంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు, గ్రామ సర్పంచ్ మెట్టు ఆలివేల, సూపర్ వైజర్స్ మంగతాయి జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, పార్వతి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బోధవాపు నివారణపై సెంట్రల్ టీమ్ పర్యవేక్షణ

**మోతె, విశాల భారతి:** బోధవాపు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన సెంట్రల్ టీమ్ పర్యవేక్షణ అనంతరం సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు.ఈ నెల పదవ తేది నుండి ఇరవై అరు వరకు ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరి కి బొదవాపు మాత్రలు వేసి సమూలంగా బోధ వాపు గ్రస్తులు లేని మండలంగా చేయాలని గర్భిణీ స్త్రీలకు రెండు సంవత్సరాల లోపు పిల్లలకు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ఈ మందులు వేయవద్దని సూచించారు ప్రణాళిక ప్రకారం గా బోదవాపు రోగులు లేని మండలంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలిపార. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీమ్ బృథం సభ్యులు జయరామ్ ,లక్ష్మణ్ జిల్లా ప్రాజెక్టు అధికారి సాహితీ ప్రాథమిక వైద్యాధికారి నాగరాజు ,హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ ,స్టాప్ నర్సు శ్రీదేవి, లాబ్ టెక్నీషిన్ యం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత హష్ ఆయిల్ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- నిషేధిత వస్తువులు రవాణాపై నిఘా పెట్టిన పోలీసులు
- వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్తుండగా ఆలేరులో పట్టివేత
- 3 లీటర్ల నిషేధిత హాష్ ఆయిల్, రెండు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి డిఎస్ చౌహాన్



**ఆలేరు:విశాలభారతి:** నిషేధిత హాష్ ఆయిల్ ని రవాణా చేస్తున్న వ్యక్తిని భువనగిరి ఎస్ఓటి పోలీసు బృందం, ఆలేరు పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్లో భాగంగా అరెస్టు చేయడం జరిగింది. విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను రాచకొండ కమిషనరేట్ సిపి డిఎస్ చౌహాన్ ఐపిఎస్ వెల్లడిస్తూ మహబూబాబాద్ జిల్లా గూడూరు కు చెందిన అజ్మీరా సూర్య అనే వ్యక్తి ఎంఎ, బీఈడీ పూర్తిచేసి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడని కోవిడ్19 ఉద్యోగం పోవడంతో సంతూర్ లో డైరీ ఫామ్ లో పనిచేసే వాడని అక్రమంగా, సులభంగా డబ్బులు సంపాదించాలి అనే ఆలోచనతో ఐడి లిక్కర్ ని తయారుచేసి అవసరమైన వారికి సరఫరా చేస్తుండేవాడు 2022లో పట్టిక బెల్లం ఐడిమధ్యం కలిగి ఉండటంతో గూడూరు ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. జైలులో ఉన్నప్పుడు ఎన్ డి పి ఎస్ చట్టం కింద శిక్ష అనుభవిస్తున్న రాముతో పరిచయం పెంచుకున్నాడు జైలు నుంచి విడుదలయ్యాక రాముని సంప్రదించి ఇద్దరు కలిసి



మల్కాన్ గిరి జిల్లా ఒడిస్సా రాష్ట్రం కి వెళ్లారు. అక్కడ 3లీటర్ల నిషేధిత హాష్ ఆయిల్ ను 1లక్ష రూ.లకి కొనుగోలు చేసి తిరిగి వరంగల్ వచ్చారు. హైదరాబాద్ జహీరాబాద్ ఏరియాలలో అమ్మాలని ప్రణాళికతో ఆగస్ట్ 3వ తేదీ గురువారం రోజు AP39 BV 0819 నెంబర్ గల బైక్ పై వరంగల్ నుండి హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యలో ఆలేరుకు వచ్చాడు. నమ్మదగిన సమాచారం తో అప్రమత్తమైన భువనగిరి ఎస్ఓటి పోలీస్ బృందం, ఆలేరు పోలీసులు సంయుక్తంగా కలిసి నిందితున్ని అరెస్టు చేయడం జరిగింది. నిందితుని వద్ద నుండి 3లీటర్ల హాష్ ఆయిల్, రెండు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిషేధిత హాష్ ఆయిల్ ని 5 ఎంఎల్ 7వేలకి అమ్మదలచినట్లు నిందితుడు అంగీకరించడం జరిగిందని హాష్ ఆయిల్ విలువ 42లక్షల వరకు ఉంటుందని నిందితుని పై ఎన్.డి.పి.ఎస్ ఆక్ట్ 1987 ప్రకారం ఆలేరు పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం జరిగిందని. నిందితుని కోర్టుకి హాజరు పర్చి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ సూచనలతో యాదాద్రి జిల్లా డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, మల్కాజ్ గిరి ఎస్ఓటి డిసిపి గిరిధర్ ఐపిఎస్, ల అధ్వర్యంలో కేసును చేదించిన యాదాద్రి డివిజన్ ఏసిపి శివరాం రెడ్డి, ఎస్ఓటి ఏసిపి వాసు, యాదాద్రి రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ ఓ టి భువనగిరి ఇన్స్పెక్టర్ ప్రవీణ్ బాబు, ఆలేరు ఎస్.ఐ వెంకట్ శ్రీను, భువనగిరి ఎస్ఓటి పోలీసులు ఆలేరు పోలీసులని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ అభినందించారు.



## డిప్యూటీ కమిషనర్ ను కలిసిన మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ మేరకు పూల మొక్క బహుకరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించి,అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ,అక్రమ కట్టడాలను కట్టడి చేసి నిలువరించాలన్నారు. ఆస్కారమున్న చోట టిడిఆర్ లను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## నేడు రైతు బీమా పథకానికి దరఖాస్తుకు చివరి అవకాశం



**నడిగూడెం, విశాలభారతి:** 6వ విడత రైతు భీమా పథకానికి దరఖాస్తుకు నేటితో ముగుస్తుందని రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ రాజగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు,పట్టా పుస్తకం కలిగి ఇంత వరకు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఆగస్ట్ 5 వరకు మాత్రమే ఉన్నందున రైతుల ఉపయోగించుకోవాలన్నారు. 2023 పట్టాదారు పాసు పుస్తకము, ధరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్ 2023 వ తేదీ పాస్ బుక్ వచ్చిన రైతులు మాత్రమే అర్హులని తెలిపారు. కావాల్సిన పత్రాలు

1.దరఖాస్తు ఫారం
2.రైతు ఆధార్ కార్డు
3.నామిని ఆధార్ కార్డు
4.రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 18 జూన్ 2023వ తేదీ వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్ .

18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాల లోపు ఉండాలన్నారు.14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమా కి అర్హులని పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ పోరాటం

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్**



**శాలిగౌరారం,విశాలభారతి:** రాహుల్ గాంధీ సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం పై శాలిగౌరారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుతో న్యాయం గెలిచినట్లు అయిందని, రాహుల్ గాంధీపై బీజేపీ కుట్ర పూరితంగా కేసులు పెట్టిందన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటాన్ని కొనసాగిస్తున్నారని ఇది విద్వేషంపై విజయమని తెలిపారు. దేశంలో అంతిమంగా న్యాయం గెలుస్తుంది అనేందుకు ఈ తీర్పు ఒక ఉదాహరణగా చూడాలన్నారు. ప్రజస్వమ్యాన్ని ఖూనీ చేసేందుకు బీజేపీ ఎంతకైనా ప్రయత్నం చేస్తుందని తెలిపారు.



## ఎమ్మార్వో ని సన్మానించిన అంగన్వాడీ టీచర్లు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల నూతన తహాసిల్దార్ గా బాధ్యతలు తీసుకున్న జి.దశరథని ని రెవిన్యూ కార్యాలయంలో చిట్యాల పట్టణ అంగన్వాడి టీచర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాగ్య నాయక్, అంగన్వాడి టీచర్లు అపర్ణ, అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఆగష్టు 9 అన్ని మండల కేంద్రాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలి

**జిల్లా అధ్యక్షులు ఇర్పా రవి**



**భద్రాచలం, విశాల భారతి:** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ R.S. ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, ఇల్లందు,కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు అధ్యక్షులకు కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు ఇ ర్పా రవి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 9న ఆదివాసీలను సమీకరించి వారి సాంప్రదాయాలను గౌరవించి వారికి రాజ్యాంగంలో కల్పించినటువంటి అన్ని హక్కులను తెలియజేస్తూ, ఇప్పటివరకు అగ్ర వర్ణ ఆధిపత్యపాలక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా వారి హక్కులకు తూట్లు పొడుస్తూ ఆదివాసీ మహిళల మీద దాడులు చేస్తూ వారిని ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నాయి అనేది వివరించి రాబోయే మన బహుజన రాజ్యలో రాజ్యాంగాన్ని గౌరవించే, రాజ్యాంగాన్ని కాపాడుకునే పార్టీగా బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ఆదివాసీ హక్కులకు మరియు ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పిస్తూ వారు అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇవ్వాలన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ప్రకటించాలి

**ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి,**



**మహబూబాబాద్, కురవి విశాల భారతి:** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కురవి మండల ప్రథమ మహాసభ నాగరాజు అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ కురవి మండల ఏఐవైఎఫ్ ప్రదమ మహాసభలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ లు మాట్లాడుతూ. 2018 ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చి నిరుద్యోగ యువత ఓట్లు దండుకున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో యువత పాత్ర మరువలేనిది అన్నారు. తెలంగాణ కెసిఆర్ ఒక్కడి దే కాదని 3 కోట్ల ప్రజల పోరాటం వల్లనే వచ్చిందన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ మరిచి పోయిందన్నారు. మోడీ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ యువతీ యువకులను మోసం చేశారని అన్నారు. జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బయ్యారం ఉక్కు పరిశ్రమ బిల్లు పెట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ని గద్దె దింపాలన్నరు. నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బందు ఏర్పాటు చేసి జీవనోపాదికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తి తో అఖిల భారత యువజన సమాఖ్య యువజన హక్కుల కోసం ఉద్యమిద్దాం అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వర్ రావు, బుర్ర సమ్మయ్య తురక రమేష్, కన్నెం వెంకన్న, రవి, నితిన్, ప్రశాంత్, విజయ్, అనిల్, మహేష్, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల నోటిఫికేషన్ పై 7న భద్రాచలం ఆదివాసుల పిసా గ్రామసభ

**భద్రాచలం, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం A4 మద్యం షాపుల టెండర్ నోటిఫికేషన్ పై నిర్ణయించుకుటకు భద్రాచలం పిసా గ్రామసభ ఆగస్టు 7వ తేదీన ఉదయం 11 గంటలకు సమ్మక్క సారలమ్మ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు పిసా(PESA) కార్యదర్శి గుండు శరత్, ఆదివాసి పెద్దలు మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, పునేం కృష్ణ, ముర్ల రమేష్ తెలిపారు.

శుక్రవారం భద్రాచలం గ్రామ పంచాయతీ లోని ఆదివాసి కాలనీ నందు ఆదివాసులతో సమావేశం జరిపి పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా స్థానిక పిసా కమిటీని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఎక్సైజ్ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు లిక్కర్ మాఫియా తో కుమ్మక్కై గ్రామసభ జరిగినట్లుగా చెప్పడం భద్రాచల పేసా గ్రామ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ చర్యలు తీవ్రంగా వ్యతిరేకించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి A4 లిక్కర్ షాపుల టెండర్ల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ పై ఆగస్టు 7వ తేదీన గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసి లతో పేసా గ్రామసభను ఏర్పాటు చేస్తున్నట్లు వారన్నారు.అలాగే భద్రాచలం పరిధిలో అర్హులైన ఆదివాసులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, ఇతర సమస్యలపై ఈ గ్రామ సభలో చర్చించినట్లు ప్రతి ఒక్క ఆదివాసి ఓటరు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.పిసా గ్రామసభ నిర్వహణపై పత్రికల ద్వారా గిరిజన గూడెంలో డప్పు ద్వారా ఆటో మైకు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.రెండవ తేదీన జరిగిన సమావేశంపై ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ప్రతిక్ జైన్ ఫిర్యాదు చేయగా సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఆదివాసి సమితి గౌరవ సలహాదారులు పూణెం వీరభద్రం, అధ్యక్ష కార్యదర్శులు పుణెం కృష్ణ, పాయంరవి వర్మ, ఆదివాసి కొండ రెడ్ల సంఘం నాయకులు ముర్ల రమేష్ ఆదివాసి నాయక పోడు సంక్షేమ సంఘం నాయకులు జగ్గా పుల్లయ్య, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీను, ఆదివాసి మహిళా చైతన్య శక్తి నాయకులు కోండ్రు సుధారాణి, అట్టం రామలక్ష్మి, నాయకులు కొరసా చిట్టిబాబు దొర, సోయం మంగ వేణి, అట్టం కమల, పూసం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

**4కేజీల గంజాయి, 2 సెల్ ఫోన్ లు, 15 వేల నగదు స్వాధీనం**








**చౌటుప్పల్ ,విశాలభారతి:** అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారం తో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎ1జావేర్, ఎ2ప్రమోద్, ఎ3అజినాథ్ అనే వ్యక్తులు సోలాపూర్ జిల్లా మహారాష్ట్రకి చెందిన వారు. జావేర అనే వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరులోని గంజాయి సరఫరా చేసే వ్యక్తులతో మంచి పరిచయాలు ఉండటంతో గంజాయి సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు .ఎ2,ఎ3 లు మద్యానికి గుట్కాలకు జల్సాలకు అలవాటు పడి అక్రమంగా డబ్బు సంపాదించాలని ఆశతో సీలేరు నుండి మహారాష్ట్ర సోలాపూర్ కి ఎందు గంజాయి రవాణా చేయాలని నిర్ణయించుకున్నారు. ఎ1 జవేర అనే వ్యక్తి 50కేజీల గంజాయిని కొనుగోలు చేసి గతంలోనే 47 కేజీల గంజాయిని సోలాపూర్ కి తరలించడం జరిగింది. 4కేజీ ల గంజాయి 2 బ్యాగులని ఎ2, ఎ3 లకి ఇచ్చి సోలాపూర్ కి రవాణా చేయమని చెప్పడంతో ఇరువురు MH 25 T 1027 నెంబర్ గల కారులో తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చౌటుప్పల్ పోలీసులు పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎ2, ఎ3 a3 లను అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుండి 4కేజీల గంజాయి ప్యాకెట్లు, 2సెల్ ఫోన్లు, 15వేల నగదు ని స్వాధీనపర్చుకొని వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులను జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ తరలించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ సూచనలతో యాదాద్రి జిల్లా డిసిపి రాజేష్ చంద్ర, ఏసిపి మొగిలయ్య పరివేక్షణలో చాకచక్యంగా నిందితులను అరెస్టు చేసిన చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, ఎస్ ఐ. ధనుంజయ, సిబ్బందిని డిసిపి రాజేష్ చంద్ర అభినందించారు.



## జాతీయ బీసీ కమిషన్ను కలిసిన లింగాయత్ ప్రతినిధులు

**కేంద్ర ఓబీసీ జాబితాలో లింగాయత్, లింగ బలిజలను చేర్చాలని డిమాండ్..**

**న్యూఢిల్లీ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్, లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ శుక్రవారం న్యూఢిల్లీలోని నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్ గంగారం ను ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ ప్రతినిధితో దినేష్ ఉపాధ్యాయ నేతృత్వంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రతినిధులు కలిశారు. రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, పట్లోళ్ల సంగమేశ్వర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ సెట్కార్, కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ శివప్ప, ప్రధాన కార్యదర్శి శివకుమార్ ప్రతినిధి బృందం కలిసి లింగాయత్ లింగ బలిజ సమస్యల పై వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 90% మంది పేదవారుగానే ఉన్నారని, యువత విద్య ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వీరశైవ లింగాయతులు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని గుర్తించినప్పటికీ కూడా 14 సంవత్సరాలు పూర్తయిన నేటికీ కేంద్రంలో ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కేంద్రంలోని ఓబీసీ జాబితాలో వీరశైవ లింగాయత్ లను చేర్చాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ గంగారం మాట్లాడుతూ వీరశైవ లింగాయతులను ఓబీసీ జాబితాలో చేర్చాలనే అంశాన్ని చర్చించి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టులో రాహుల్ కు ఊరటపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**షాద్ నగర్ ,విశాలభారతి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో 'మోడీ ఇంటి పేరు' పరువు నష్టం కేసులో శిక్షపై స్టే విధించడంతో శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో టపాసులు పేల్చి కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కోర్టు తీర్పు బీజేపీ విద్వేషంపై రాహుల్ గాంధీపై ప్రేమ సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. రాహుల్ గొంతు నొక్కాలనుకున్న బీజేపీకి కోర్టు తీర్పు ఓ హెచ్చరిక అని ఆయన అన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.జగదీశ్వర్, పీసీసీ మెంబర్ బాబర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, సంతాపూర్ ఎంపీటీసీ రాజు, నాయకులు గిరియాదవ్, శ్రీధర్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, తుమ్మల గోపాల్, రూప్లానాయక్, అనుమగళ్ల రమేష్, మనోహర్ గౌడ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు సహాయం అందించడమే లక్ష్యం

- **అధికారం ఉన్నా లేకున్నా సమాజ సేవ చేయడమే ఏకైక లక్ష్యం**
- **రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లివిశాలభారతి:** పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు సేవ చేయడం లక్ష్యమని సందెయ్య మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మదీనాగూడ,మక్త మహబూబ్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకోవడమే మా ట్రస్ట్ యొక్క ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, వినోద్ రావు, యాదగిరి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, మహేష్ యాదవ్, సత్యనారాయణ, యూసుఫ్, రవి గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, అశోక్ గౌడ్ ,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, మల్లేష్, రమేష్ శ్రీనివాస్ ,శివరాజ్, రవి ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్, రాము, శివరాజ్, బాబు, ముఖేష్, శివారెడ్డి, కృష్ణ, వరప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

**వలిగొండ ,విశాల భారతి:** వలిగొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 30 వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్లో జరిగే సభకు హాజరు కాకుండా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వడ్డే బోయిన వెంకటేశం కొండే నరసింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైనదని ప్రభుత్వం మా మీద దయ తలచి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూరారం మధు ఎల్లమయ్య పూలేపాక రాజు.. లక్ష్మమ్మ లింగమ్మ కౌసల్య కౌసల్య నర్సమ్మ అందాలు వెంకటయ్య శంకరయ్య బాలయ్య మూర్తి లింగం రాములు, పోలెపాక శ్రీరాములు, పోలెపాక రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డ కు తల్లిపాలు అమృతం

**పాలేరు,విశాల భారతి:** తల్లి పాలు బిడ్డకి అమృతంతో సమానమని సకల పోషకాలు మిళితమైన తల్లి పాలు శిశువు కు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడతాయని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు లక్ష్మి అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం అంగన్వాడీ కేంద్రం '1లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని,పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయన్నారు.అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహ, అనుమానాలు వదిలి బిడ్డకు తల్లి పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామసహాయం హరిత రెడ్డి, అంగన్వాడీ టీచర్ లింగమ్మ, ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- **బెల్లంకొండ సత్యనారాయణ**
- **ప్రజా సంఘాల కన్వీనర్**

**నడిగూడెం ,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజా సంఘాల మండల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను తీర్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ విన్నవించేందుకు అసెంబ్లీకి బయలుదేరుతున్నారనే సమాచారంతో గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా అరెస్టులు చేసే ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. డిమాండ్స్ నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదు అంటూ గ్రామ పంచాయతీ కార్మికులు పోలీస్ స్టేషన్లో నినదించారు. అరెస్టు అయినవారిలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, షేక్ సుభాని,ఎస్ రామకృష్ణ,జి వెంకటేశ్వర్లు, డి వెంకటమ్మ,ఎల్ ఉపేంద్ర,లక్ష్మీ, సైదమ్మ, సునీతలు ఉన్నారు..




## తెలంగాణ రాష్ట్రానికి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న చిత్తశుద్ధి విద్యారంగంపై లేకపోవడం సిగ్గుచేటు

- **విద్యారంగంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
- **పిడిఎస్ యూ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**
- **నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి**
- **పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు రాజేష్,భానోత్ దేవేందర్**

**మహబూబాబాద్ విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక సాయి దత్త ఒకేషనల్ కళాశాలలో పి.డిఎ.స్.యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పిడి.ఎస్.యు రాష్ట్ర నాయకులు రాజేష్, భానోత్ దేవేందర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు.అంతే కాదు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు.సాధారణ ప్రజానీకం నుండి ప్రధాన మంత్రి మనవడి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న చిత్తశుద్ధి విద్యా రంగం మీద లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగం పై సవితి తల్లి ప్రేమను చూపడం సరికాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు రాంబాబు, ప్రకాష్,శ్యామలత,దేవిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఆపడం ఈసారి ఎవరితరం కాదు

- **యువశక్తి ముందు అనుశక్తి తక్కువే.**
- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ , విశాలభారతి:** రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఆపడం ఈసారి ఎవరితరం కాదని ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం నియోజక వర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్తాయి సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను బర్బాద్ చేశారని, పోలీసులను అడ్డంపెట్టుకొని రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తుంద్రన్నారు. సాధించుకున్న తెలంగాణలో ఎన్ని ఇబ్బందులు పెట్టిన, భయపెట్టిన, ప్రలోభపెట్టిన ధైర్యంగా కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ గెలుపులో యూత్ కాంగ్రెస్ ముఖ్యభూమిక వహించాలని,యువశక్తి ముందు అనుశక్తి ప్రభావం కూడా తక్కువేనని అన్నారు.

భూత్ లెవల్ లో గతంలో కాంగ్రెస్ చేసిన సంక్షేమ పనులు,ప్రవేశపెట్టిన పథకాలు, అధికారంలోకి వస్తే కాంగ్రెస్ చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకపాలన కొనసాగిస్తున్నాయని,పాలకులు భూదందాలు చేస్తూ సామాన్య ప్రజలను పీల్చుకు తింటున్నాయన్నారు. అనంతరం సమ్మెలో పాల్గొంటున్న పారిశుధ్య కార్మికుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపాడు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. జగదీశ్వర్, పీసీసీ మెంబర్ బాబర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, సంతాపూర్ ఎంపీటీసీ రాజు, నాయకులు గిరియాదవ్, శ్రీధర్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, తుమ్మల గోపాల్, రూప్లానాయక్, అనుమగళ్ల రమేష్, మనోహర్ గౌడ్,యారం భాస్కర్, తైద పర్వతాలు, అర్జున్ లక్ష్మణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నగరంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కాలనీలలో పండ్లు,పూలు, కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులు వర్షంలో తడుస్తూనే వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో చిరు వ్యాపారుల కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్,రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద గొడుగులను ప్రత్యేకంగా తయారు చేయించి కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్,మసీదు బండ పలు కాలనీలలో వ్యాపారస్తులకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు.అడగకుండానే తమ అవసరానికి ఉపయోగపడే గొడుగులను ఇచ్చినందుకు రఘునాథ్ కి చెరువు వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేసారు. రఘునాథ్ ఫౌండేషన్,యూత్ కెన్ లీడ్ సభ్యులు ధర్మ,జీవన్ కుమార్,శ్రీకాంత్ నాయక్, వినోద్ రెడ్డీ, ప్రసాద్,అఖిల్,గోపి ముదిరాజ్,శశి,ఆజాం,రాజు, పవన్,ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ చేశారు.




## పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతం లాంటివి

**వలిగొండ ,విశాల భారతి:** తల్లి పాలు బిడ్డకి అమృతం తో సమానమని సకల పోషకాలు మిళితమైన తల్లి పాలు శిశువు కు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడతాయని అంగన్వాడీ టీచర్ పి సువర్ణ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో ఆమె మాట్లాడుతూ తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని, పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయని అన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహ, అనుమానాలు వదిలి బిడ్డకు తల్లి పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# #NC23 కోసం శ్రీకాకుళంలో నాగ చైతన్య

యువ సామ్రాట్ నాగ చైతన్య తను చేయబోయే కొత్త చిత్రం కోసం శ్రీకాకుళంలోని ఒక గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులని కలిశారు. మత్స్యకారులను, వారి కుటుంబాలను కలుసుకుని వారి సంస్కృతి, జీవనశైలిని అర్థం చేసుకున్నారు. ఈ పాత్ర కోసం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు నాగచైతన్య. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కు కార్తికేయ 2తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌ను అందించిన చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. #NC23 అనే టైటిల్‌తో ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తుండగా, టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించనున్నారు. #NC23 ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ ఈ నెలలో షూట్‌ను ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు నాగ చైతన్య, చందూ మొండేటి, బన్నీ వాస్ నిన్న వైజాగ్ వెళ్ళారు. ఈరోజు శ్రీకాకుళం జిల్లా గార మండలం కె.మత్స్యలేశం గ్రామానికి వెళ్లి అక్కడి మత్స్యకారుల కుటుంబాలను కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో హీరో నాగచైతన్య మాట్లాడుతూ.. ''ఆరు నెలల క్రితం చందూ కథను చెప్పారు. చాలా ఎగ్జైట్ అయ్యాను. యదార్థ సంఘటనల ఆధారంగా కథను డెవలప్ చేశారు. వాస్, చందూ రెండేళ్లుగా కథపై వర్క్ చేస్తున్నారు. కథ చాలా ఇన్‌స్పైరింగ్ గా ఉంది. మత్స్యకారుల జీవనశైలిని తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చాం. ప్రీప్రొడక్షన్ పనులు ఈ రోజు మొదలౌతున్నాయి' అని అన్నారు.

# అటు భోళా.. ఇటు జైలర్



ఒకేసారి ఇద్దరు సౌత్ అగ్ర హీరోలతో నటించిన ఘనత మిల్కీ వైట్ బ్యూటీ తమన్నాకే చెందుతుంది. ఓవైపు మెగాస్టార్ చిరంజీవి సరసన `భోళాశంకర్` లో నటిస్తూనే మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్ లోను తమన్నా కీలక పాత్రలో నటించింది. ఈ రెండు సినిమాలు ఈ సీజన్ లో ఎంతో క్రేజీగా విడుదలవుతుండగా.. తమన్నా ఏ సినిమాలో ఎలాంటి పాత్రలో కనిపించనుంది? అంటూ అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. తమ్మూ ఏ పాత్రలో నటించినా కానీ ఈ రెండు సినిమాల్లో స్పెషల్ గ్లామర్ ట్రీట్ కి కొదవేమీ ఉండదని అంతా ఆశగా ఉన్నారు. ఇంతలోనే తమన్నా స్వయంగా వేడెక్కించే అప్ డేట్ చెప్పింది. ఇంతకీ తమన్నా ఏం చెప్పిందంటే.. ``నేను #భోలాశంకర్‌లో లాయర్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నాను.. ఇది పూర్తి నిడివి పాత్ర. చాలా కొత్తగా ఉంటుంది. ఒరిజినల్ (తమిళ మాతృక) లో క్యారెక్టరైజేషన్ నుండి చాలా భిన్నమైన పాత్ర ఇది`` అని తెలిపింది. ఆగస్టు 11న విడుదల కానున్న ఈ సినిమాలో భోళాశంకర్ ని డీల్ చేసే లాయరమ్మగా తమన్నా పాత్ర సంథింగ్ హార్ట్ టచింగ్ గా ఉంటుందని మెగా ఫ్యాన్స్ కి క్లారిటీ వచ్చేసిందిపుడు. మెహర్ రమేష్ దర్శకత్వంలో ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కీర్తి సురేష్ ఇందులో చిరు సోదరి పాత్రలో నటించింది. మరోవైపు జైలర్ చిత్రంలో తమన్నా పాత్రపై రకరకాల స్పెక్యులేషన్స్ ఉన్నాయి. ఇందులో తమన్నా పాత్ర నిడివి అంత ఎక్కువగా ఉండదని.. పైగా రజనీ సరసన కనిపించదని ఇప్పటికే ఊహాగానాలు ఉన్నాయి. అంతేకాదు రజనీకాంత్ కి కూతురుగా తమన్నా కనిపించేందుకు అవకాశం ఉందని కూడా కొన్ని తమిళ మీడియాలు కథనాలు ప్రచురించాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. జైలర్ లో తమన్నా పాత్ర ఫ్లాష్ బ్యాక్ లో మెరుపులు మెరిపిస్తుందని కూడా గుసగుసలు వినిపించాయి. ఈ రెండు సినిమాలతో పాటు తమన్నా పలు క్రేజీ సినిమాలతో బిజీ గా ఉంది.

# న్యూ ఏజ్, పెప్పీ తెలుగు మ్యూజిక్ వీడియో ఇన్ టౌన్



తెలుగు సినిమాలానే మ్యూజిక్ కల్చర్ కూడా అద్భుతం గా ఎదుగుతోంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన న్యూ ఏజ్ మ్యూజిక్ వీడియో ఆసక్తికరంగా కనిపించడమే కాకుండా మ్యూజిక్ కల్చర్ ని న్యూ లెవల్ తీసుకువెళుతుందని భరోసా ఇస్తోంది. ఈ పాటకు డెన్నిస్ నార్టన్ సంగీతం అందించారు. ఈ పాటకు రిచర్డ్ ప్రసాద్ దర్శకత్వం వహించారు. ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద పాడగా, ఎ. వసంత్ సినిమాటోగ్రఫీ అందించారు. పద పద అని సాగే ఈ పాట టోక్యోలో చిత్రీకరించబడిన మొదటి సౌత్ ఇండియన్ మ్యూజిక్ వీడియో. బాబీ ఫిల్మ్స్, అయేరా స్టూడియోస్, యు రూబీ నాజ్ నిర్మిస్తున్నారు. సాహిత్యం కృష్ణకాంత్, కొరియోగ్రఫీ విష్ణుదేవా. విజువల్స్ టోక్యో కొని అందమైన దృశ్యాలతో ఆహ్లాదకరంగా వున్నాయి. పాట చాలా ఆకర్షణీయంగా ఉంది. మ్యూజిక్ వీడియో జపాన్ స్పిరిట్, స్వేచ్ఛాయుతమైన అమ్మాయిని ప్రజంట్ చేస్తోంది. అనుపమ జపనీస్ అవతార్‌లో ముఖ్యంగా కిమోనోలో చాలా అందంగా ఉంది. ఆమె తన బబ్లీ స్మైల్‌తో అద్భుతంగా కనిపించింది. మ్యూజిక్ వీడియో ఎక్సయిటింగా వుంది. ఇది ఇండిపెండెంట్ మ్యూజిక్ వీడియో కల్చర్ ని వేరే స్థాయికి తీసుకువెళుతోంది.

# `సౌండ్ పార్టీ` చిత్రం పోస్టర్ లాంచ్!!



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై, ప్రొడక్షన్ నెం. 1, వి.జె.సన్నీ హీరోగా, హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్ గా నటిస్తున్న నూతన చిత్రం, 'సౌండ్ పార్టీ'. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం ఇటీవల షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్ ను ఈ రోజు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ...``సౌండ్ పార్టీ` టైటిల్, పోస్టర్ ఎంతో ఇంట్రస్టింగ్ గా ఉన్నాయి. కాన్సెప్ట్ కూడా ఎంతో ఎంటర్టైనింగ్ గా ఉండబోతున్నట్లు టైటిల్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రం ఘన విజయం సాధించి దర్శక నిర్మాతలకు , నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా`` అన్నారు. నిర్మాత రవి పోలిశెట్టి మాట్లాడుతూ...``ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్‌లో వస్తోన్నమా మొదటి సినిమా 'సౌండ్ పార్టీ` పోస్టర్ ను నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు లాంచ్ చేయడం ఎంతో ఆనందంగా, ప్రోత్సాహకరంగా ఉంది. ప్రత్యేకంగా మా 'సౌండ్ పార్టీ` యూనిట్ అందరి తరపున కవిత గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఇటీవల విడుదల చేసిన సౌండ్ పార్టీ టైటిల్ కు వచ్చిన స్పందనే పోస్టర్ కు కూడా వస్తోంది. మా చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మా యూనిట్ అంతా ఎంతో శ్రమించి అనుకున్న దానికన్నా అద్భుతంగా చిత్రాన్ని తెరకెక్కించారు. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం. మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు`` అన్నారు. హీరో వీజే సన్ని మాట్లాడుతూ...``మా సౌండ్ పార్టీ` చిత్రం పోస్టర్ కవిత గారు లాంచ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. షూటింగ్ అంతా పూర్తయింది. సినిమా అనుకున్న దానికన్నా చాలా బాగొచ్చింది`` అన్నారు. దర్శకుడు సంజయ్ శేరి మాట్లాడుతూ...``సౌండ్ పార్టీ` టైటిల్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు కవిత గారి చేతుల మీదుగా మా చిత్రం పోస్టర్ లాంచ్ చేశాము. పోస్టర్ లాంచ్ చేసి కవిత గారు మా టీమ్ అందరికీ బ్లెస్సింగ్స్ అందించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి`` అన్నారు.



# ఆగస్ట్ 18న నేనేనా

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టింది రెజీనా కసాండ్రా . తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్ బేస్ ను పెంచుకుంది. ముఖ్యంగా రొటీన్ లవ్ స్టోరీ, కొత్తజంట, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి పేరును సాధించుకుంది. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్ లో "సూర్పనగై" అనే సినిమాను చేస్తుంది. కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అక్షర గౌడ , అలీ ఖాన్ , జై ప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్ సి ఎస్ సంగీతం అందిస్తున్నారు. జాంబిరెడ్డి సినిమాతో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్ పై ఈ చిత్రం తెరకెక్కింది. కాగా, అన్ని పనులను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్ట్ 18న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. నేనేనా సినిమా సెన్సార్ రిపోర్ట్ కూడా వచ్చింది. ఈ చిత్రానికి క్లీన్ U/A సర్టిఫికేట్ ను సెన్సార్ సభ్యులు ఇచ్చారు. సినిమా విభిన్నంగా ఉందని, మంచి కంటెంట్‌తో వస్తుంది అంటూ మూవీ యూనిట్‌ని సెన్సార్ సభ్యులు అభినందించారు.



# క్యూట్ లుక్స్‌తో బ్రో బ్యూటీ

బ్రో మూవీతో ఇటీవల ప్రేక్షకులను పలకరించిన హాట్ బ్యూటీ కేతిక శర్మ. ఈ బ్యూటీ టాలీవుడ్ కి పరిచయం అయ్యి చాలా కాలమే అవుతుంది. కానీ, పాపం చెప్పకోదగిన హిట్ మాత్రం పడలేదు. దీంతో, తనను తాను ప్రూవ్ చేసుకోవడానికి చాలా కష్టపడుతుంది. ఆమె అందం, నటనకు ఛాన్సులు అయితే వస్తున్నాయి కానీ, అవి కూడా అరకొరే. అందుకే, స్టార్ హీరోయిన్ కాదు కదా, మిడ్ హీరోయిన్ రేంజ్ ని కూడా ఇప్పటి వరకు చేరుకోలేకపోయింది. సినిమా అవకాశాలు ఎలా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం చాలా చురుకుగా ఉంటుంది. గ్యాప్ లేకుండా, ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. ఆ ఫోటోల్లో ఆమె తన అందాలను చూపిస్తూ, తన ఫాలోవర్స్ ని ఊరిస్తూ ఉంటుంది. తాజాగా కూడా కొన్ని హాట్ ఫోటోలు షేర్ చేసింది. షెరారా ప్యాంట్ కి మ్యాచింగ్ టాప్ ధరించింది. తన ఫోటోలకు క్యూట్ అని క్యాప్షన్ ఇచ్చింది కానీ, చూడటానికి మాత్రం చాలా హాట్ గా ఉంది. తన ఎద అందాలు కనిపించేలా ఆమె ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇక, నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఇక, కామెంట్ల సంగతి అయితే చెప్పక్కర్లేదు. అంత బరువు ఎలా మోస్తున్నావు అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, ఇలాంటి ఫోటోలు పెట్టి చంపేస్తున్నావ్ కేతికా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి కొందరు హాట్, క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రభుదేవా 'వూల్ఫ్' టీజర్



ప్రభుదేవా, రాయ్ లక్ష్మి, అనసూయ భరద్వాజ్ ప్రధాన పాత్రలో సందేశ్ నాగరాజు నిర్మాతగా, బృందా జయరామ్ సహ నిర్మాతగా వూల్ఫ్ అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి వినూ వెంకటేష్ దర్శకత్వం వహించారు. ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమా వూల్ఫ్ రాబోతోంది. తమిళ, తెలుగు, కన్నడ , హిందీ భాషల్లో తెరకెక్కనున్న ఈ మూవీ టీజర్‌ను తాజాగా రిలీజ్ చేశారు మేకర్లు. వూల్ఫ్ టీజర్‌ను గమనిస్తుంటే కొత్త ప్రపంచానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తోంది. అనసూయ, ప్రభుదేవాలు సరికొత్త లుక్కులో కనిపించారు. 69 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంది. ఇక ప్రభుదేవా యాక్షన్ సీక్వెన్స్‌లు, అనసూయ గెటప్ ఈ సినిమా మీద మరింతగా ఆసక్తిని పెంచేస్తున్నాయి. వశిష్ట ఎన్ సింహా, అంజు కురియన్, రమేష్ తిలక్, లొల్లు సభా స్వామినాథన్, దీప, శ్రీ గోపిక, అవినాష్, సుజాతలు నటించిన ఈ మూవీకి అరుల్ విన్సెంట్ కెమెరామెన్‌గా, అమ్రిష్ సంగీత దర్శకుడిగా, లారెన్స్ కిషోర్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

# డబ్బింగ్ కార్యక్రమాలలో మిస్టరీ



పి.వి.ఆర్ట్స్ పతాకంపై వెంకట్ పులగం నిర్మాత గా , తల్లాడ సాయికృష్ణ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం "మిస్టరీ". హీరోయిన్ గా స్వప్న చౌదరి, ముఖ్య పాత్రల్లో అలీ, సుమన్, తనికెళ్ళ భరణి, సత్య శ్రీ, వెంకట్ దుగ్గిరెడ్డి, రవి రెడ్డి , గడ్డం నవీన్, ఆకెళ్ల లు నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇందులో భాగంగా ప్రముఖ నటుడు అలీ డబ్బింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ఇది ఒక థ్రిల్లర్ కామెడీ సినిమా, సాయి అనుకున్న కథ ని అనుకున్నట్లు తీసాడు, ఈ రోజే నా పాత్ర కి డబ్బింగ్ చెప్పుకున్నాను. టీం అందరికీ అభినందనలు అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.